18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 16 మార్చి 2025 | పేజీలు 17

## నేడు సూర్య, చంద్రప్రభ వాహన సేవ



**కదిరి, మేజర్ న్యూస్:**
ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం (సూర్యప్రభ), రాత్రి చంద్రప్రభ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఉదయం తిరు వీధుల్లో తిరువీధుల్లో మంటపోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 9 గంటలకు ప్రత్యేక పూలతో స్వామివారిని విశేష అలంకరణ గావించి చంద్ర వాహనంపై విహరించనున్నారు. కార్యక్రమానికి పట్టణానికి చెందిన అంబే ఆదిమూర్తి కుమారులు అంబే శ్రీరామూర్తి,డాక్టర్ అంబే రామ చంద్ర, ఉభయదారులుగా వ్యవహరించనున్నారు ఈ ఉత్సవాలు భక్తులకు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

# మనీ రాసిందే రాజ్యాంగం..?




### ఓ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ చేతివాటం..?

ఎంత సంపాదించాలి అన్నదే అతని టార్గెట్...?

లంచం లేనిదే ఇంచీ కూడా కదలడు ఆ హెడ్ కానిస్టేబుల్..?

పట్టణంలోని వందల పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి హిందూపురం సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న మడకశిర, గోరంట్ల, సోమందేపల్లి ,చిలమత్తూరు, లేపాక్షి,హిందూపురం టౌన్ రూరల్ ప్రాంతాలలో జరిగే రోడ్డు ప్రమాదాలలో వివిధ కారణాల వల్ల ఘర్షణలు చోటుచేసుకుని నిత్యం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తూ ఉంటారు. ఇది దృష్టిలో ఉంచుకొని పోలీస్ ఉన్నతాధికారులు బాధితులకు న్యాయం చేసే దిశగా పోలీస్ ఉన్నతాధికారులు పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఇక్కడ హెడ్ కానిస్టేబుల్ ను నియమించారు. ఇది ఆసరాగా తీసుకున్న ఓ హెడ్ కానిస్టేబుల్ ఏళ్ల తరబడి ఇక్కడే విధుల్లో ఉండిపోయాడు.

మిగతా 2లో

**హిందూపురం మేజర్ న్యూస్:**
ఈ నేపథ్యంలోనే పలు ప్రాంతాల్లో ఘర్షణలో గాయపడిన ఇరు వర్గాల బాధితులు ఆసుపత్రికి వచ్చి చికిత్స తీసుకొని డాక్టర్ తో ఇంటిమేషన్ తీసుకుని ఎమ్మెల్సీ రాయించి అక్కడున్న హెడ్ కానిస్టేబుల్ ను సంప్రదించి బాధితులు జరిగిన అన్యాయాన్ని డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ కు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు తెలియజేస్తారు. అయితే బాధితులు ఇచ్చిన ఫిర్యాదులు రాసుకొని సంబంధించిన పోలీస్ స్టేషన్‌కు పంపించాలి ఇదంతా ఒక ఎత్తైతే ఇక్కడ జరిగేది మరో ఎత్తు ఫిర్యా దు దారుల నుంచి ఫిర్యాదు రాసుకోవాలంటే హెడ్ కానిస్టేబుల్‌కు కొంత సొమ్ము ముట్ట చెప్పాల్సిందే లేదంటే మీదే తప్పిదం ఉందంటూ కేసు రాసి స్టేషన్ కు పంపుతా అంటూ బాధితులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా కేసు కో రేటు చొప్పున, కేసు నుంచి తొలగించాలంటే ఓ రేటు ! కేసుకు సంబంధం లేని వారిని కేసులో చేర్చాలంటే మరో రేటు ! వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల



## బత్తలపల్లిలో బీసీ బాలికల వసతి గృహం ప్రారంభం

- దేశంలో గొప్ప వారందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే
- విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం ఎన్డీఏ ప్రభుత్వం కృషి : ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** అహర్నిశలు శ్రమిస్తూ లక్ష్యం దిశగా అడుగులేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విద్యార్థినులకు సూచించారు. బత్తలపల్లిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన బీసీ బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం ప్రారంభించారు. విద్యార్థినుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులతో ఇటీవల ఈ వసతిగృహాన్ని నిర్మించింది. ఈ సందర్భంగా మంత్రి వసతి గృహంలోని గదులను, విద్యార్థినులకు అందించనున్న సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రివర్యులు విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. మీ ఎమ్మెల్యే ఎవరు? అని ప్రశ్నించగా వారు సమష్టిగా సత్యకుమార్ యాదవ్ అని ఉత్సాహంగా బదులిచ్చారు. మంత్రి గారు మాట్లాడుతూ తానూ ప్రభుత్వ పాఠశాలలోనే

మిగతా 2లో



ఎంపీటీసీ సోదరుడు బెదిరించే ధోరణి

## మానుకోవాలంటున్న మండల ప్రజలు

'నేటి దినపత్రిక సూర్య' తాటాకు చప్పుళ్లకు భయపడదు

ఎవరిని మేం బెదిరించలేము అంటూ ఎంపీటీసీ సోదరుడు

రిపోర్టర్ పై అనుచిత వ్యాఖ్యలు దేనికి సంకేతం? రిపోర్టర్ ను బెదిరించడానికి వాట్సాప్ గ్రూపులో సన్నాయి నొక్కులు నొక్కుతున్న ఎంపిటిసి సోదరుడు

మిగతా 3లో

## రాజీ మార్గంలో భూ వివాదాలు పరిష్కరించాలి..

అవి కోర్టుల వరకు వెళ్తే.. ఇరువురికి ఇబ్బందులు తప్పవు..

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి...

ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన..

వివిధ రకాల సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన ప్రజలు..

ప్రభుత్వాసుపత్రిలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..



**రామగిరి మేజర్ న్యూస్:** రెవెన్యూకు సంబంధించిన సమస్యల్ని జఠిలం చేసుకోకుండా రాజీ మార్గంలో వెళ్తే ఇరు వర్గాలకు నష్టం ఉండదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభిప్రాయపడ్డారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ శాఖ విశ్రాంతి భవనంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు రెవెన్యూ, పంచయతీ రాజ్ తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా భూ వివాదాలు, ఫించన్లు, హౌసింగ్, వీధిలైట్ల సమస్యలు ఉన్నాయి. ప్రతి అర్జీదారునితో ఆమె నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కొన్ని సమస్యల్ని అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. అయితే రెవెన్యూ సమస్యల విషయంలో పరిష్కారం అంత తేలిగ్గా జరగలేదని గుర్తించారు. అధికారులు కూడా ఇందులో కొన్నిసార్లు ఏమీ చేయలేని పరిస్థితులను

మిగతా 3లో



మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి

## కూటమి ప్రభుత్వం కృషి

### చాగల్లు డ్యామ్‌లో చేప పిల్లలు వదిలిన ఎమ్మెల్యే జేసీ

**తాడిపత్రి మేజర్ న్యూస్:** మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి అని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పెద్దపప్పూరు మండల పరిధిలోని చాగల్లు డ్యామ్ లో శనివారం మత్స్యకారులతో కలిసి 2 లక్షల93 వేల చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పెద్దవడుగూరు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



గుత్తి, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయా పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో భాగంగా శనివారం పట్టణంలో గాంధీ కూడలి వద్ద కమీషనర్ జబ్బర్ మీయా ఆధ్వర్యంలో అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరిసరాలు పరిశు భ్రత పై ర్యాలీ గా వెళ్లి ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినయోగంతో జల కాలుష్యం ఏర్పడి పర్యావరణం దెబ్బతింటుందన్నారు. పకృతిని పరిరక్షింకోవాల్సిన బాధ్యత అందిరిపై ఉందన్నారు. కాలుష్య నివారణకు ప్లాస్టిక్ నిషేధం పాటించాలన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో నాగరాజు, సచివాలయ సిబ్బంది, అయా పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుంది

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్**

**పోలీస్ క్వార్టర్స్, పరిసరాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేసిన ఏ.ఆర్ అధికారులు, సిబ్బంది**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా ఆధ్వర్యంలో ఏ.ఆర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఆ పరిసరాలలో లేకుండా ఏరేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. అనంతరం ...ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో ఈకార్యక్రమం సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, బాబు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, రమేష్ నాయక్, బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి

ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వినియోగానికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండి స్వచ్ఛభారత్ సాధనకు తమ వంతు బాధ్యత తీసుకోవాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్ ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, పర్యావరణహితానికి అడ్డంకిగా ఉన్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని ఎంపీడీవో రవి ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం నుంచి పట్టణంలోని కవిత హెూటల్ సర్కిల్ వరకు స్వచ్ఛ దివస్ ప్రదర్శన చేపట్టారు. అక్కడ అన్ని శాఖల అధికారులు, పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో కలిసి మానవహారం నిర్వహించి, ప్లాస్టిక్ నిర్మూలనకు కట్టుబడి ఉంటామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ మాట్లాడుతూ పట్టణంలోని దుకాణాల్లో 40 మైక్రోన్ గల ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదని హెచ్చరించారు. పలు దుకాణాలను తనిఖీ చేసి దుకాణదారులతోపాటు ప్రజలు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మనీ రాసిందే రాజ్యాంగం..?

▸▸ మొదటి పేజీ తరువాయి

మానేసముద్రం లో ఓ వ్యక్తిపై తండ్రి కొడుకు దాడి చేసిన కేసులో తండ్రిని తప్పించేందుకు కొంత సొమ్మును చెల్లించాల్సి వచ్చిందని కొంతమంది పెద్ద మనుషులు బహిరంగంగా చెప్పుకుంటున్నారని తెలుస్తోంది. ఈ హెడ్ కానిస్టేబుల్ ఆసుపత్రిలో అవసరమైన సమయంలో అందుబాటులో ఉండ లేక పోవడం తో తీవ్ర గాయాలు పాలైన బాధితులు గంటల తరబడి ప్రాణాలతో కొట్టు మిట్టాడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని తెలుస్తుంది. ఒకవేళ ఆస్పత్రికి రావాల్సి వచ్చినా కూడా యూనిఫారం లేకుండా కలర్ ఫుల్ దుస్తులు ధరించి లగ్జరీ కారులో ఆసుపత్రికి వస్తాడని చెబుతున్నారు. ఇలా రావడంతో ఈ ఎడ్ కానిస్టేబుల్ ని ఆసుపత్రి సిబ్బంది సీనియర్ సూపర్డెంట్ అని ముద్దుగా పిలుస్తారని అక్కడవున్న సిబ్బంది కామెంట్స్ చేసుకున్నట్లు తెలుస్తుంది. ఎందుకంటే ఇక్కడ డాక్టర్లకు ఈ హెడ్ కానిస్టేబుల్ చెప్పిందే వేదం. ఈ క్రమంలో ఎవరికైనా సామాన్య ప్రజలపై డబ్బు కండబలం ఉన్న వ్యక్తులు దాడి చేస్తే డాక్టర్ మూన్ సర్టిఫికెట్ అనుకూలంగా రాసి పోలీస్ స్టేషన్ కు పంపించాలి అంటే ఈ హెడ్ కానిస్టేబుల్ ని సంప్రదిస్తే చాలు సామాన్య ప్రజలపై దాడి చేసిన వారు కేసు నుండి ఈజీగా తప్పించుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరి ప్రభుత్వాసుపత్రి నుంచి ఈ హెడ్ కానిస్టేబుల్ పంపించే ఫిర్యాదును సంబంధించిన పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు కళ్ళు మూసుకొని కేసులు కట్టేస్తు అమాయకులను ఊసుల లెక్క పెట్టిస్తూన్నారని




బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఈ తతంగం అంతా ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్న కూడా ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కిందిస్థాయి సిబ్బంది ఆడింది ఆట పాడింది పాట రాసిందే రాజ్యాంగం అన్న రీతిలో వ్యవహ రిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై పోలీసు ఉన్నత అధికారులు పర్యవేక్షించి హెడ్ కానిస్టేబుల్ చేస్తున్న నిర్వాకం పై నిజానిజాలు తెలుసుకుని ప్రజల ఆరోపణలు వాస్తవమైతే ఇతనిపై చర్యలు తీసుకొని ఇక్కడ బాధితులకు న్యాయం జరిగే విధంగా ఒక నిజాయితీ గల హెడ్ కానిస్టేబుల్ ని నియమిస్తారు అని సామాన్య ప్రజలు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది .

**హిందూపురం డి.ఎస్.పి.మహేష్ వివరణ:-**

ఈ ఆరోపణలపై సూర్య ప్రతినిధి ఫోన్ లైన్ లో వివరణ కోరగా మీకు వస్తున్న పలు ఆరోపణల పై సమగ్ర విచారణ చేపట్టి ఆరోపణలు రుజువైతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హిందూపురం డీఎస్పీ మహేష్ తెలిపారు.

# బత్తలపల్లిలో బీసీ బాలికల వసతి గృహం ప్రారంభం

▸▸ మొదటి పేజీ తరువాయి

విద్యాభ్యాసం పూర్తిచేసినట్లు తెలియజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగండి మీ భవిష్యత్తును మెరుగుపరచుకోండి అంటూ సూచనలు చేశారు. బాలికలకు అధునాతన వసతులతో కూడిన హాస్టల్ అందుబాటులోకి రావడం చాలా ఆనందదాయకమని, విద్యార్థినులు చదువులో మరింత మెరుగ్గా రాణించడానికి ఇది మరింత సహాయపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో విశాలమైన వసతి గదులు, శుభ్రమైన వంటగది, తాగునీటి సౌకర్యం, లైబ్రరీ చదువుకోడానికి ప్రత్యేక గదులు మరియు ఇతర ఆధునిక వసతులు అందుబాటులోకి తెచ్చినట్టు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థుల బాగోగుల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముమ్మందు మరిన్ని



వసతులను సమకూర్చేందుకు కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని, విద్యార్థులకు అందుబాటులో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎంపీడీవో నరసింహనాయుడు, జడ్పిటిసి కోటి సుధా, కోటి బాబు, పాఠశాల హెడ్మాస్టర్ జయశ్రీ, పాఠశాల సిబ్బంది, బిజెపి నాయకులు కావేటి మల్లికార్జున, సురేంద్ర నాయుడు, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యత

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి మనం అందరూ బాధ్యత వహించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి ఎన్ మస్తానప్ప పిలుపునిచ్చారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ టిఎన్ మస్తానప్ప మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతినెల మూడో శనివారం విధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి పొరల్లో ఉండి పోవడం వలన భవిష్యత్తు తరాలకు నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని గుర్తు చేశారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత స్వీకరించాలని తెలిపారు. ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కు కట్టుబడి ఉంటామని వైస్ ప్రిన్సిపల్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు, విద్యార్థులు డిగ్రీ కళాశాల నుంచి పట్టణ రహదారి వెంబడి గడియార స్తంభం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అక్కడ మానవహారం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ నివారణకు సంబంధించి నినాదాలు ఇచ్చారు. అంతకుమునుపు డిగ్రీ కళాశాల ఆవరణంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను విద్యార్థుల చేత తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎ నోడల్ అధికారి పరమేష్, ఐక్యు ఎస్సీ సమన్వయకర్త డాక్టర్ కేఎం రాజేష్, అర్థశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ అయ్యన్న, ఆంగ్ల ఉపన్యాసకులు నారాయణస్వామి, హిందీ అధ్యాపకులు డాక్టర్ జె కృష్ణవేణి, కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ పి రమేష్ బాబు, కె. సుజాత, కామర్స్ అధ్యాపకులు నీలి వెంకటేశులు, రామాంజనేయులు, గుప్తా, నాగేంద్ర రెడ్డి, మ్యాథ్స్ అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్లను సంరక్షించుకుందాం : డాక్టర్ సైదన్న



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కళ్ళను పరిరక్షించుకుందామని జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సైదన్న పిలుపునిచ్చారు. శనివారం ఉదయం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గ్లోకోమా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కంటి చూపు కోసం అందించే వివిధ రకాలైన ఆకుకూరలు కూరగాయల విశిష్టతను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ కళ్ళను సంరక్షించుకునేందుకు ప్రత్యేక చొరవ చూపాలని పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా కల్ల పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలను చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో అంధత్వ నివారణ కోసం పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని తెలియజేశారు. పాఠశాలల్లో కళాశాలలో కూడా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి కళ్ళ సంరక్షణ గురించి వివరిస్తున్నామని తెలిపారు.

## పండ్ల తోటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీలోని సర్వే నెంబర్ 30 లో గల మాజీ మిలిటరీ ఉద్యోగి ఆనంద రెడ్డి తోటకు గుర్తు తెలియని వ్యక్తులు శనివారం నిప్పు పెట్టడంతో తోటలోని వివిధ రకాల పండ్ల చెట్లు అన్ని అగ్నికి ఆహుతై పోయాయి. తోటకు నిప్పు పెట్టిన విషయం మాజీ మిలటరీ ఉద్యోగి ఆనంద రెడ్డి సంబంధిత అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. అగ్ని మాపక శాఖ అధికారులు అక్కడ చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ అగ్నికి తోటలోని వివిధ రకాల పండ్ల చె ట్లు కాలిపోవడంతో ఎంతో నష్టపోవడం జరిగిందని, నాకు జరిగిన నష్టాన్ని, జిల్లా అధికారులు, ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని ఆనంద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# రాజీ మార్గంలో భూ వివాదాలు పరిష్కరించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆమె గమనించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ భూ వివాదాలను తెగే దాకా తీసుకెళ్లవద్దని సూచించారు. సమస్యను కోర్టు వరకు తీసుకెళ్తే.. అవి పరిష్కారం అయ్యేందుకు చాలా సమయం పడుతుందన్నారు. ముఖ్యంగా అన్నదమ్ములు, బంధువులు, పక్కపక్క పొలాల వారి మధ్య వివాదాలు ఉంటే రాజీ మార్గంలో పరిష్కరించాలన్నారు. ఆన్ లైన్ లో పేర్లు మార్పు, ఒకరి భూమి మరొకరు కబ్జాలు చేయడం వంటి వాటిపై అధికారులు స్పందించి.. తగిన చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే కొత్త పింఛన్లు, ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు....

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయండి... సీఎం ఎప్పుడైనా తనిఖీ చేయవచ్చు..

ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మన ఊరు కూడా శుభ్రతగా ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రామగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. ఆసుపత్రి ఆవరణం శుభ్రంగా ఉండటంపై ఆమె వైద్యుల్ని సిబ్బందిని అభినందించారు. అనంతరం అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులతో కలసి ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటారు. ఆసుపత్రిలో ప్రసవం అయిన మహిళల్ని పరామర్శించి.. బాలింతలకు పాలు, బ్రెడ్లు పంపిణీ



చేశారు. క్లీన్ అండ్ గ్రీన్ అన్నది ఒక్కరోజుతో సాధ్యం కాదని.. ప్రతి రోజు ఇందుకోసం కొంత సమయం కేటాయించాలని, ఈ సంవత్సరం అక్టోబర్ 2వ తేదీ తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో అయిన ఆకస్మికంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందని, కాబట్టి అధికారులు బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేలా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో చంద్రమౌళి తాసిల్దార్, ఖాజా కమాలుద్దీన్, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర్ మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, రైతు సంఘం మండల అధ్యక్షుడు పూజారి అక్కులప్ప, కార్మిక ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు, మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, వై సురేష్ గంగిరెడ్డి, డీలర్ నరసయ్య, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ సోదరుడు బెదిరించే ధోరణి

# మానుకోవాలంటున్న మండల ప్రజలు

**నేటి దినపత్రిక సూర్య తాటాకు చప్పుళ్లకు భయపడదు**

**ఎవరిని మేం బెదిరించలేము అంటూ ఎంపీటీసీ సోదరుడు**

**రిపోర్టర్ పై అనుచిత వ్యాఖ్యలు దేనికి సంకేతం? రిపోర్టర్ ను బెదిరించడానికి వాట్సాప్ గ్రూపులో సన్నాయి నొక్కులు నొక్కుతున్న ఎంపిటిసి సోదరుడు**






**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** గత రెండు మూడు రోజుల నుంచి నేటి దినపత్రిక సూర్య కథనం అందిస్తున్న తీరును చూసి దొంగే దొంగ అన్నట్టుగా చందంగా వ్యవహరిస్తున్న ఎంపీటీసీ సోదరుడు . వివరాల్లోకి వెళితే సూర్య కథనం తన పత్రికలో ప్రచురించిన కథనానికి ఎంపీటీసీ సోదరుడు మొండి నాగరాజు స్పందిస్తూ వాట్సాప్ గ్రూపులో హల్చల్ చేస్తున్నాడు. ఆయనకు తెలిసిన భాషలో ఆయనే అపర మేధావి అనుకుంటూ తానే గూగుల్ కనిపెట్టినట్లు అనే వివరంగా చందంగా రాజ్యాంగం తనకే తెలిసినట్టుగా రిపోర్టర్ పై నోరు పారేసుకుంటున్న మొండి నాగరాజు. సోమలాపురంలో మట్టి దందాపై మొదటి కథనంలో సూర్యప్రదరించింది, అనంతరం రెండో కథనం లో మొండి తీరు వివాదాస్పదమంటూ మండల ప్రజలు అనుకుంటున్నారని మరో కథనం ప్రచురించిన విషయం విధితమే. అయితే ఈ క్రమంలోనే సోమలాపురం ఎంపీటీసీ సోదరుడు సూర్య రిపోర్టర్ ని పట్టుకుని ఆయనకు నచ్చినా ఇష్టారాజ్యంగా వేదాలు దయ్యాలు వల్లినట్టు భాషలో ఆయన మాట్లాడిన తీరు అఘోర అకమ్యాచారంగా ఉంది అనడంలో సందేహం ఏమీ లేదు. మట్టి దందాకు పాత్రధారి సూత్రధారి అయినటువంటి ఎంపిటిసి మొండి మల్లికార్జున వ్యవహార శైలి అంతా ఇంత కాదంటూ మరో కథనం ప్రచురించడం మాట వాస్తవమేనని, ఇదే నిజాలు సూర్య నిర్భయంగా రాస్తామని ఎవరో సన్నాయి నొక్కలు వాట్సఅప్ గ్రూప్లో నొక్కితే భయపడే రకం కాదంటూ నిక్కచగా వార్తలు రాసే దమ్మున్న పేపరు నేటి దినపత్రిక సూర్య అని తమరుకు వివరించగలదు. ప్రజాస్వామ్యంలో పత్రికకు ఉన్నటువంటి స్వేచ్ఛను బట్టి హరించడమే తప్ప ఇంకోటి కాదని న్యాయవాద వృత్తిలో ఉన్నటువంటి నాగరాజుకు నిగుట సంపూర్ణంగా అర్థమయ్య భాషలో వివరిస్తుంది సూర్య. మట్టి దందాకు తన సోదరుడిది తప్పు లేదంటు తమ్ముడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. తాసిల్దార్ముని వేలు ని బెదిరించడం హాస్యాస్పదం అంటూ ఆయన వివరించిన తీరు దుర్మార్గం. అయితే కొన్ని విషయాలు తమకు అర్థమయ్యే భాషలో సూర్య వివరిస్తుంది. ఎంపీటీసీ మట్టి దందా చేయకపోతే ఆయనకు తార్కాణం ఎందుకు? అంటూ గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. దొంగే దొంగ అంటూ ఆయన తీరు ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో మట్టి దందాకు సంబంధించిన టిప్పర్లు ఎవరవి? మండలంలోని ఓ గ్రామాలకు సంబంధించిన టిప్పర్లు ఉండడం వాస్తవం కాదా? రైల్వే స్టేషన్ సమీపంలో క్వారీలో డస్ట్ పేరుతో మట్టిని దందా చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు ప్రజలు? తన సోదరుడు వాట్సాప్ గ్రూపులో నేను న్యాయవాది అంటూ ఒక జారీ చేయడం దేనికి సంకేతం? ఆయన బెదిరింపులకు, సోదరుడు బెదిరింపులకు రిపోర్టర్ ను బెదిరించడం ఎంతవరకు సమంజసం అంటూ మండల ప్రజల ఆరోపిస్తున్న. ఇప్పటికైనా ఆయన దందాపై సూర్య నిఘా ఉంచినట్లు తెలుస్తోంది. రిపోర్టర్ కు గతంలో ఆర్థిక సాయం చేసినామంటూ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అయితే గతంలో ఆయన ఎవరు నువ్వు ఉద్ధరించినట్టుగా ఆయన వ్యవహార శైలి ఉన్నట్లు తెలుస్తోంది. బాధ్యతగల న్యాయవాది వృత్తి లో ఉండి సన్నాయి నొక్కల నొక్కడం ఏంటని మండల ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఇప్పటికైనా ఆయన తీరు మార్చుకొని ప్రజలతో అధికారులతో సత్ప్రవర్తన మెలగడం నేర్చుకోవాలని మొండి బ్రదర్స్ కు మండల ప్రజలు హితువు పలుకుతున్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్న హీరేహాళ్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఇంటిని ఎలా స్వచ్ఛందంగా ఉంచుకుంటారో, విద్యాలయాన్ని, కార్యాలయాలను కూడా స్వచ్ఛందంగా గ్రీన్ అండ్ క్లీన్ లో భాగంగా పాటించాలని ఎస్సై గురుప్రసాద్ రెడ్డి సూచిం చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఎస్సై ఆధ్వర్యంలో ఎం జె పి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మహాత్మ జ్యోతి బాపూలే విద్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్లకార్డులు పట్టుకుని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గంగన్న, పోలీసులు కృష్ణారెడ్డి, నాగరాజు, నగేష్ , విద్యాలయ ప్రిన్సిపల్ సాధిజా విద్యార్థులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా 'పది' పరీక్షలు ఎంఈఓ

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని జడ్పీ హైస్కూల్ నందు 232 మంది పదో తరగతి పరీక్షలు రాయను న్నట్లు తెలిపారు. వేసవి కాలం కావడంతో ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ఉదయం పరీక్షా కేంద్రమునకు చేరుకుని పరీక్షలు బాగా రాయాలని తెలియ జేశారు. మంచి మార్కులతో చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు, కూడేరు మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాలురు 130మంది బాలికలు 150 మంది మొత్తం 280 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు, ఇతర ఒకేషనల్ 39 మంది విద్యార్థులు, కంపార్ట్మెంట్ కింద 42 మంది రాస్తున్నట్లు తెలిపారు, మండలంలో కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైతున్నట్లు,ఎలాంటి మాస్ కాపింగ్ జరగకుండా పరీక్ష రాసే గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు, అలాగే కేజీవీబీ పాఠశాల పరీక్షా కేంద్ర0 ఏర్పాటు చేసినట్లు తెలిపారు,కేజీవిపి పాఠశాలలో 100 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకుపూజ, వడమాల, పుష్పాలంకరణ, మహా నివేదన తదితర ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆత్మహత్య



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని జంతులూరు వద్ద ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో పని చేస్తున్న యోజిత సహో(28) అనే మహిళ ప్రొఫెసర్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో ఒక ఇంటిలో అద్దెకు ఉన్న మహిళా ప్రొఫెసర్ ఛత్తీస్గడ్ రాష్ట్రం రాయపూర్ కి చెందిన మహిళగా గుర్తించిన పోలీసులు. సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్న పోలీసులు, అయితే ఆమె ఆత్మహత్యకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు ఇంతవరకు అందలేదు. అయితే ఈమె ఆత్మహత్యకు గల కారణాలను, హతురాలి మొబైల్ నుండి వెళ్లిన కాల్స్ ను పరిశీలించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన... ముంటిమడుగు కేశవరెడ్డి



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో ని కామలాపురం గ్రామానికి చెందిన అంజనమ్మ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన 1,19,456,00 చెక్కును అందజేసిన శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి.ఈ కార్యక్రమం లో కన్వీనర్ పాండు, నరసింహ రెడ్డి, సురేష్, చితంబరప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం...

### ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మన జీవన సరళిని మార్చుకోవడం ద్వారా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ పిలుపుని చ్చారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో నిర్వహించిన ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. నిత్యం మనం వాడే ప్లాస్టిక్ వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని.. తద్వారా పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని చెప్పారు. అందుకే ప్రతి ఒక్కరు నిత్యం వాడే ప్లాస్టిక్ ను తగ్గించడం ద్వారా మనతోపాటు, మన భవిష్యత్ తరాలను పర్యావరణ సమ స్యల నుంచి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు బాలాజీ, జయలక్ష్మి, సుధాకర్, ఇతర అధ్యాపకులు పద్మావతి, సుగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే

# సీఎం చంద్రబాబు ఆశయం

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పాముదుర్తి లో రూ.1కోటి 79 లక్షలతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



**బుక్క పట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని ఆరోగ్యంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం పాముదుర్తి లో రూ. 1కోటి 79 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. పాముదుర్తికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వైద్యం ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అందించేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ వారికి ఉచితంగా ఆయా జబ్బులకు సరిపడే మెడిసిన్ కూడా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో పేదలకు కనీసం వైద్యం కూడా సక్రమంగా అందలేదని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా అందించే వైద్యం కూడా ప్రజలు నోచుకోలేక పోయారని,ఇందుకు కారణం అప్పటి ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడమే అన్నారు. వైసిపి ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ పడక వేసిందని ,దీంతో పేద ప్రజలు వైద్య సేవల కోసం ప్రవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలైయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వం లో వైద్య ఆరోగ్యశాఖ కు పెద్ద పీట వేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మారడం ఖాయం అన్నారు. ఈ రాష్ట్ర బడ్జెట్ లో ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ ద్వారా బకాయి పడిన నిధులను మంజూరు చేసిన విషయాన్ని మాజీ మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ఈ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధిస్తోందోని ,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యసేవలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు సర్పంచ్ గుర్రం పాటి జ్యోతి, మెడికల్ ఆఫీసర్లు జ్యోతి,వెంకట నారాయణ రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ మల్లి రెడ్డి, కృష్ణమూర్తి , గంగాధర్, నరేష్, ఆంజనేయులు, కిష్టప్ప, శివారెడ్డి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో పుట్టపర్తిని

# అగ్రస్థానంలో నిలుపుదాం..

**ఎమ్మెల్యే పల్లె సింధూర..**




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిని సుందరంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పుట్టపర్తి పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయం నుంచి కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ర్యాలీని ఎమ్మెల్యే పల్లె సింధూర తో పాటు పుట్టపర్తి నియోజవర్గ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పరక పట్టి చెత్త చెదారాన్ని ఊడ్చారు. పట్టణంలో పరిస రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర పిలుపునిచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించి, స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్ట పర్తిని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం పడేయ వద్దని,మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేస్తోందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో పుట్టపర్తి నగరాన్ని అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. పుట్టపర్తి పట్టణం లో చెత్తాచెదారం పరిశుభ్రత విషయంలో అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరించి క్లీన్ పుట్టపర్తి క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా నిలపాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. ఈ కార్యమంలో పుట్టపర్తి పట్టణ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ ,వైద్య ఆరోగ్యశాఖ, పట్టణ ఆరోగ్య శాఖ ,స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆగని మట్టి అక్రమ తవ్వకాలు

**పరిగి మేజర్ న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు పక్కన పెట్టి ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి కొందరు ఇటుక బట్టి వ్యాపారస్తులు వారి ఇష్టానుసారంగా అనుమతి పొందకుండానే యదేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు పరిగి మండలం శ్రీరంగరాజుపల్లి గ్రామ సమీపంలోని పరిగికి వెళ్లే దారిలో రోడ్ సైడ్ ఉన్న ఇటుక పట్టిలకు పగటిపూట ట్రాక్టర్లలో జెసిబి సహాయంతో చెరువులో నుంచి వాగులో నుంచి ఇటుక బట్టీలకు విచ్చలవిడిగా చెరువులో గోతులు పెడుతూ మట్టిని తరలించి డబ్బులు వెనుకేసుకుంటున్నారు మండలంలో ఏదో ఒకచోట ప్రతిరోజు రాత్రి పగలు మట్టి తరలిస్తున్న అధికారులు నామమాత్రంగా చర్యలు తీసుకుని జరిమానాలు విధించి వదిలేస్తున్నారు ఇదంతా చూస్తుంటే మట్టి వ్యాపారస్తులకు అధికారులకు మధ్య ఏదైనా ఒప్పందం కుదిరిందా? అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు మట్టి తరలించే పుష్ప-1 పుష్ప-2 మట్టి అవసరం ఎక్కడైతే ఉంటుందో వారిని గుర్తిస్తారు రెండు గ్రూపుల మధ్య సంధి కుదుర్చుకొని దూరాన్ని బట్టి టిప్పర్ రేటును ఫిక్స్ చేసుకుంటారు. వీరి పేర్లు చెప్పుకొని మరికొంతమంది ట్రాక్టర్ కి ఒక రేటు ఉంటుంది ఆ తర్వాత మట్టిని వారికి తోలుతారు ఇటుక బట్టీలకు వీరికున్న బంధం శాశ్వత ఆర్థిక బంధంలో మారుతుంది. అక్రమ మట్టి ఇటుక బట్టీల దగ్గర డంపింగ్ చేసుకుంటున్న మట్టిని ప్రశ్నించే అధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు ఆలోచనలో పడ్డారు.

పరిగి మండలంలో చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయం ఇరిగేషన్ డి ఈ లక్ష్మీనారాయణ గారిని వివరణ కోరగా మట్టి తోలుకోవడానికి ఎవరికి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.

# పరమ భక్తికి నిదర్శనం “పాల” బావి



**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీఖా లక్ష్మీ నరసింహ స్వామి మహా భక్తురాలైన సాసవల చిన్నమ్మ పరమ భక్తికి నిదర్శనమైనది పాల బావి. కదిరి – హిందూపురం రోడ్డు లోని కదిరి పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ముత్యాల చెరువు గ్రామ గ్రామ సమీపాన పాల బావి ఉంది. కర్ణాటక కు చెందిన శ్రీవారి భక్తురాలు చిన్నమ్మ దర్శనార్థం పరివారంతో ఈ రహదారిపై ప్రయాణించారు. భోజనం వండేందుకు ఉపక్రమించారు. భోజనం వండుతూ బాటసారుల దాహం తీర్చేందుకు ఇక్కడ బావిని తవ్వాలని సాసవల చిన్నమ్మ పరివారాన్ని ఆజ్ఞాపించారు. భోజనం వండినంత ఇక్కడ పాల బావి ని తవ్వాలని నీరు పాలవలే ఉప్పొంగటము తో సంతోషపడిన పరివారం బావిలోని నీరు ఏ కాలం అయినా ఇంకి పోకూడదని సాసవల చిన్నమ్మ వేడుకోవడం జరిగింది. సాసవల చిన్నమ్మ స్వామివారిని ప్రార్థించడం వల్ల నేటికీ ఎంతటి కరువు ఏర్పడిన కూడా అందులో నీరు పుష్కలంగా ఉండడం జరుగుతూ వస్తోంది. ఏ కాలమైనా నీరు ఇలాగే ఉంటుందని భక్తులు పేర్కొనడం జరుగుతోంది.

## పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ప్రత్యేక పూజలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుంచి ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, అర్చ నలు లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తాదులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ముక్కుబడులు చెల్లించి. తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తాదులకు ఆలయ ఈవో రవీంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందజేశారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో ఇంటర్ పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ వి.రత్న శనివారం పుట్టపర్తి రూరల్ పరిధిలోని మంగళకర కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ వున్న పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరిక్షలు జరుగుతున్న తీరును జిల్లా ఎస్పీ పరిశీలించినారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పరీక్ష జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట రూరల్ ఎస్ఐ లింగన్న సిబ్బంది ఉన్నారు.

## శుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం

**ఎస్వి కళాశాలలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలని ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాల ఎన్ .ఎస్. ఎస్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛాంధ్ర పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల పరిసరాలలో ఉన్న పొడి చెత్త ,తడి చెత్తను వేరుచేసి పరిసరాలను పరిశుభ్రం చేసారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ఎ.వి. ప్రసాద్ మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగించి ప్రజల్లో చైతన్యం తీసుకొని రావాలని అంతేకాకుండా ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చదిద్దాలని విద్యార్థులు ఆ దిశగా ముందడుగు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం పిఓలు జి.ఆనంద్ బాబు, ఎస్. పురుషోత్తం, ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వ సభ్య సమావేశాన్ని బాయ్ కాట్ చేసిన ఎంపిటిసిలు

**కనీస సమాచారం ఇవ్వ లేదని ఆరోపణ**

**సమావేశం నేటికి వాయిదా వేసిన అధికారులు**





**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రతి మూడు నెలలకు ఒక సారి ఎంపీడీవో నేతృత్వంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరై. శాఖ వివరాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు సభ పర్వం గా చదివి వినిపించాల్సి ఉంటుంది. అలాగే తమ గ్రామాల్లో గల పలు సమస్యలు పరిష్కారం కొరకు ప్రజా ప్రతినిధులు తమ గళం వినిపించే ప్రజా సమస్యల పరిష్కారం కు కృషి చేస్తారు. మండల వ్యాప్తంగా 9 మంది ఎంపీటీసీలు ఉండగా శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ రమణా రెడ్డి తో సహా మిగిలిన 8 మంది ఎంపీటీసీలు గైహాజరయ్యారు. తమకు కనీస గౌరవం కూడా లేకుండా, ప్రోటో కాల్ నిబంధనను సైతం లెక్క చేయ కుండా తమ పరిధిలో జరిగే కార్యక్రమాలకు కూడా సమాచారం ఇవ్వడం లేదని, అధికారులు వ్యవహార శైలికి నిరసనగా సమావేశంను బాయ్ కాట్ చేస్తున్నట్లు చర్చించుకున్నట్టు సమాచారం. ఎంపీపీ తో సహా ఎంపీటీసీలు ఎవరు సమావేశానికి హాజరు కాకపోవడంతో సర్వసభ సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా తెలిపారు.

# టిడిపి నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలకు దగ్గరగా ఉండాలి

**-టిడిపి శ్రేణులకు ధర్మవరం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచన**
**-27, 29, 39 వార్డు ప్రజలు, కార్యకర్తలతో సమావేశం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ శ్రేణులు తమ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని%ో% వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో 27, 29, 39 వార్డుల ప్రజలు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా హౌసింగ్, డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు వంటి సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వార్డుల వారీగా పరిస్థితి ఏంటన్నది శ్రీరామ్ ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు అందుతాయని స్పష్టం చేశారు. తాను పాదయాత్ర చేసిన సమయంలో ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను గమనించానని అవి పరిష్కారమయ్యే విధంగా అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. టిడిపి శ్రేణులు వారంలో రెండు రోజులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేటాయించాలన్నారు. సమస్యలను తెలుసుకొని సచివాలయ సిబ్బందితో మాట్లాడి వాటిని పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సచివాలయ ఉద్యోగులతో స్నేహపూర్వక వాతావరణంలో ఉండాలని సూచించారు. టీడీపీ నాయకులు ఐక్యంగా ఉంటూ... సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఐదేళ్ల దుర్మార్గం పరిపాలన తర్వాత ఇప్పుడు ప్రజాప్రభుత్వం వచ్చిందని..ఈ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని శ్రీరామ్ సూచించారు..

# రామాపురం పరిటాల యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని రామాపురం చెందిన పరిటాల యూత్ తరిగోపుల చౌదరి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సమయంలో సహాయపడటానికి అట్టలు మరియు పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రి అందజేశారు. అనంతరం తరిగోపుల చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు రాణించటానికి వారి భవిష్యత్తును మెరుగుపరచుకోవటానికి ఈ సమయం ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు కూడా ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా రామాపురంలో యువకులు చొరవకు విద్యార్థుల పట్ల వారికున్న శ్రద్ధకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకట్ నాయుడు, ఉపాధ్యాయులు శ్రీరాములు, రవీంద్ర, గంగిరెడ్డి, చంద్రశేఖర్, వరదరాజులు, లక్ష్మీనారాయణ, తరిగోపుల నారాయణప్ప, రాము నరిశెట్టి రామాంజనేయులు బయన్న ,దివాకర్, రాజకుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛంద సంస్థ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే మాతృమూర్తి సరస్వతమ్మ



**రామగిరి మేజర్ న్యూస్: దీన్** దయాల్ శ్రవణ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వినికిడి యంత్రాల ఉచిత పంపిణీ కార్యక్రమం గత మూడు రోజుల నుంచి రామగిరి మండలం లో కొనసాగించారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా బడుగు బలహీన వర్గాల కోసం వినికిడి సమస్యను పరీక్షించి వారికి ఉచితంగా పరికరాలను అందించడం దానికి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కృషి ఎంతో ఉంది. ఈ వినికిడి లోపం ఉన్న పేషెంట్లు పరిటాల కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ క్యాంపులో పాల్గొన్న చైర్మన్ రామాంజనేయులు, డాక్టర్లు, సంస్థ సిబ్బంది అందరికీ వెంకటాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాతృమూర్తి సరస్వతమ్మ వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటువంటి మహత్తర కార్యక్రమాలు అన్ని ప్రాంతాలలో జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ ,తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, ఎంపీటీసీ శ్రీనివాసులు ,జై చంద్రనాయుడు, రఘు రాములు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి అండగా ఉంటా - మంత్రి

**రొద్దం, మేజర్ న్యూస్ :**



అధైర్య పడకండి అండగా ఉంటామని అనారోగ్య భారం పడిన తెదేపా కార్యకర్తలకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత భరోసా కల్పించారు. శనివారం రొద్దం మండలంలోని చినమంతుడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటేష్ కుమారుడు సాయి గణేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా మంత్రి వారి ఇంటికెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా కందుకూర్ల పల్లి గ్రామానికి చెందిన బడికి అంజనేయులు పెరాలసిస్ వ్యాధితో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాధవ నాయుడు, మండల కన్వీనర్ నరహరి, పుల్లప్ప చౌదరి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి విద్యుత్ కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర

**రామగిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలోని విద్యుత్ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యుత్ కేంద్రం ఆవరణం లోని చీపురు పట్టి చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ప్రతి విద్యుత్ కేంద్రంలో పరిశుభ్రతను ప్రతిరోజు నిర్వహించేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ లక్ష్మీనారాయణ, ఏఈ వెంకటేశ్వర్లు ,రామగిరి లెవెన్ నాట్ ఫోర్ అధ్యక్షుడు మరియు లైన్మెన్ ముప్పాల పరమేష్ , విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం

**ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి, ఆసుపత్రి కమిటీ మెంబర్ డాక్టర్ నరసింహులు.**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహులు, గూండా పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది కలిసి ఆవరణంలోని చెత్తాచెదారాన్ని పరిశుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత శుభ్రంగా ఉన్నప్పుడే ఎటువంటి రోగాలు దరి చేరవని తెలిపారు. కావున ప్రతి శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను ధర్మవరం మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమములో కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో భాగంగా ప్లాస్టిక్ నివారణ, పర్యవరణ పరిరక్షణ అవగాహన, ప్రతిజ్ఞ, ర్యాలీ కార్యక్రమము రైల్వే వంతెన కింద, గాంధీ సర్కిల్ దగ్గర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరై పలు కార్యక్రమములో పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కె హెచ్. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ప్లాస్టిక్ నిర్మూలన లో భాగంగా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్లను ఎరవేసి క్యాంపస్ క్లీన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ డాఎస్ చిట్టెమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి గోపాల్ నాయక్, డా ఎఎస్ షమీవుల్లా, ఎస్ పావని, ఎ.కిరణ్ కుమార్, యం భువనేశ్వరి, యం పుష్పావతి, యం సరస్వతి, మీనా, ధనుంజయులు తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు సేవ చేయడం దైవ సేవతో సమానం

**- కన్వీనర్ నామా ప్రసాద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : రోగులకు సేవ చేయడం దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సహాయకులకు 380 మందికి భోజనపు ప్యాకెట్లు వాటర్ ప్యాకెట్లను ఆసుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేశారు. అనంతరం కన్వీనర్ నామ ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకి సేవాదాతలుగా ఉపేంద్ర, కృష్ణవేణి వారి యొక్క సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని, తృప్తిని ఇచ్చిందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి సేవా కార్యక్రమాల్ని పుట్టపర్తి బాబా ఆశీస్సులతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా సమితి చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయని ప్రతి వ్యక్తి తనకున్న దానిలో దాన సేవా కార్యక్రమాలను నిర్వహించినప్పుడే మానవతా విలువలు పెరుగుతాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు ఆసక్తి కలవారు సెల్ నెంబర్ 9966047044 గాని 9030444 065కు గాని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన

**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వస్తువులు నిషేధించాలని మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ శనివారం లలో విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఎన్పీకుంట మండలం లోని 14 గ్రామపంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలలో పరిసరాల పరిశుభ్రత తాగునీరు ఇతర అంశాల పైన చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఈ మూడవ శనివారం కార్యక్రమం సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం ప్రత్యామ్నాయంగా జనపనార బ్యాగులు, బట్ట బ్యాగులు ఉపయోగించడం ద్వారా ప్లాస్టిక్ నిషేధం ఈ కార్యక్రమం పైన అవగాహన కల్పించడమైనది ప్లాస్టిక్ నిషేధం పై గ్రామ సభలో తీర్మానం చేశారు సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించిన వారిపై భవిష్యత్తులో జరిమానా విధించుట కు తీర్మానించారు. అదేవిధంగా గుర్తించిన ప్రాంతంలో పారిశుధ్య పనులు చేశారు. అన్ని గ్రామ పంచాయతీ లలో ప్లాస్టిక్ నిషేధం పై ర్యాలీ, అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని,




విద్యార్థులు, పాల్గొ నడం జరిగింది . అదేవిధంగా పారిశుద్ధ కార్మికులు కూడా పాల్గొని పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్య క్రమాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిరంతరంగా ప్రతి మూడవ శని వారం ప్రతి గ్రామంలోనూ నిర్వహించబడును తెలియ జేశారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడమైనది. అదేవిధంగా పరిస రాల పరిశుభ్రత గురించి తాగునీటి వాడకం గురించి అవగాహన కల్పిం చారు. పారిశుద్ధ్యం నిమిత్తం ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించు కోవాలని ఈఓఆర్డి తెలియజేశారు.

## చీపులేటిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం..



**మడకశిర మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు సత్యసాయి జిల్లా మడకశిర నగర పంచాయతీలో గల చీపులేటి గ్రామ రెండవ అంగన్వాడి కేంద్రం నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్త సవితమ్మ,ఆశ వర్కర్ శ్యామల, అంగన్వాడి ఆయాలు అంగన్వాడి చిన్నారుల తల్లులు,మహిళల ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం పరిశు భ్రత పెంపొందించేందుకు మా వంతు కృషి చేస్తు చేయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణ మార్గదర్శకాలను ఎప్పటికీ కట్టుబడి ఉంటామని తెలియజేశారు.

## పెడపల్లిలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో ఎంపీడీవో నాగేశ్వర రెడ్డి సర్పంచ్ మంగలి బాయ్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పెడపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం పె డపల్లి బస్టాండ్ ఆవరణంలో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పలుచోట్ల పరిసరాలు శుభ్రం చేశారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులు ఉపాధ్యాయులు స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆఫీస్ ఈ ఓ ఆర్ డి, ఉన్నత పాఠశాల హెచ్ఎం చెన్న కృష్ణారెడ్డి, పిడి సూర్యనారాయణ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించాలి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండలంలో అత్యధిక జనాభా వడ్డెర సామాజిక వర్గానికి చెందినవారు ఉన్నారని మండల కేంద్రంలో స్వతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు కమ్యూనిటీ భవనం నిర్మాణానికి స్థలం కేటాయిం చాలని శనివారం జిల్లా వడ్డెర యువజన సంఘం అధ్యక్షులు ఈడగొట్టు వీరాంజనేయులు, జిల్లా సాధికార సమితి అధ్యక్షుడు పీట్ల సుధాకర్ తాసిల్దార్ అనంతచారి వినతి పత్రం సమర్పించారు. ఎం కొత్తపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 216 లో ప్రభుత్వ భూమి ఉందని అక్కడ కమిటీ భవనంతో పాటు విగ్రహ ఏర్పాటు స్థలం మంజూరు చేయాలని తాసిల్దార్‌కు విన్నవించినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, రమణప్ప, సోము, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమంలా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

### మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్న డిపిఓ, తాసిల్దార్



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల కేంద్రంలో మూడో శనివారం పురస్కరించుకొని పలుచోట్ల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం బుక్కపట్నం కార్యక్రమానికి డిపిఓ సమత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాలలోని విద్యార్థులు ర్యాలీ ద్వారా తేరు కూడలి నందు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర పై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై వివరించారు. అలాగే పంచాయతీ పరిధిలో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కలిగిస్తూ తడి చెత్త పొడి చెత్త చెత్త సేకరణ సంపద కేంద్రాల వినియోగం ఆవశ్యకతను వివరిస్తూ అర్ధద్వనులతో తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్మికులు ప్రభుత్వ హాస్పిటల్ ముందున్న కాలువలో చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ షాబుద్దీన్, బుక్కపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు, ఈ ఓ ఆర్ డి అశోక్ కుమార్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ సయ్యద్ అలీ, పంచాయతీ అధికారులు, సచివాల సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## 30, 31వ వార్డులలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం




**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో శనివారం 30, 31వ వార్డుల్లో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్లాస్టిక్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ప్లాస్టిక్ వాడడం వల్ల రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 31వ ఇంచార్జ్ సుమో శీను, నాయకులు నూరుల్లా, రియాజ్, 30వ ఇంచార్జ్ జోహార్ కార్యకర్తలు మరియు 30, 31వ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగిరెడ్డిపల్లి అడవి ప్రాంతంలో అగ్నికి ఆహుతైన 19 గొర్రెలు

### దాదాపు 2లక్షలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేసిన గొర్రెల యజమాని నాగరాజు



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండలం గంగిరెడ్డిపల్లిలో శనివారం సాయంత్రం 19 గొర్రెలు ఆగ్నికి ఆహుతి అయిన ఘటన వెలుగు చూసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు అడవి ప్రాంతమైన గుడిబాపనికుంట వద్దకు రైతు హంసి నాగరాజు మేపుల కోసం గొర్రెలు తోలుకెళ్లారన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడంతో గొర్రెలు ఉన్న చోట చుట్టూ మంటలు వ్యాపించి ఎటు వెళ్లలేక అందులో చిక్కుకొని 19 గొర్రెలు మృతి చెందాయని రైతు బోరున విలపించాడు. తాను గొర్రెలు మేపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, తనకు జీవనాధారం ఇదేనని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.దాదాపు 2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించండి

### మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్





**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పురపాలక సంఘం పరిధిలో 37వ వార్డు ముద్దిరెడ్డి పల్లిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న బాలికలకు కౌన్సిలర్ మహాలక్ష్మి నాగేంద్ర సౌజన్యంతో పరీక్ష ప్యాడ్ లు పెన్నులు మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో 10వ తరగతి పునాది లాంటిదని భవిష్యత్తు బంగారు బాటలో ఉండాలంటే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆత్మవిశ్వాసంతో పరీక్ష వ్రాయాలని ఇతర వ్యాపకాలు పక్కనపెట్టి చదువుపైనే దృష్టి పెట్టాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహాలక్ష్మి, టీడీపి మాజీ ఫ్లోర్ లీడర్ బండారు బాలాజీ, టీడీపి సీనియర్ నాయకులు కోరమూట్ల అధిశేషు, హెచ్ఎం జ్యోతి, పాఠశాల చైర్మన్ రవికుమార్, ఇంచార్జీ టీడీపి నాయకులు కొండప్ప, నాగరాజు, మధు, గిరి, భోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎగువ మబ్బువారిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ను శనివారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్న దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మారుమూల పల్లెలకు సైతం రోడ్డు సౌకర్యాలు కల్పించే దిశగా ముందుకు ముందుకెళుతున్నారు. అందు లో భాగంగా కోటపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి మబ్బువారి పల్లి వరకు కల్వర్ట్ సిమెంట్ రోడ్డు 14.50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండ ల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి, ఆనంద్ రెడ్డి, నాగమల్లు కావిడి ప్రవీణ్ కుమార్ సోమశేఖర్, కృష్ణా నాయక్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళను బెదిరించి చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్ - రూ.3,800 నగదు స్వాధీనం



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** మహిళను బెదిరించి చోరీ చేసిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు. పోలీసులు వివరాలు మేరకు చుక్కలూరు రోడ్ లోని ఉదయ్ నల్లబండల ఫ్యాక్టరీ ని వెంకటేశ్వరమ్మ భర్త కళాచారి బాడుగకు నడిపేవారు. రెండు రోజుల క్రితం వెంకటేశ్వరమ్మ ను మాటల్లో పెట్టి ఇగుడూరు గ్రామానికి చెందిన నాగేంద్ర, సుబ్బరాయుడు అనే ఇద్దరు బెదిరించి పదివేల రూపాయలు నగదును దోచుకొని పరారయ్యారు. వెంకటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నాగేంద్ర, సుబ్బరాయుడు చుక్కలూరు క్రాస్ వద్ద ఉండగా సీఐ శివగంగాధర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.3,800 నగదు, ఒక బైక్ స్వాధీనం తీసుకొని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.

# దుర్భిక్ష ప్రాంతాన్ని సస్య శ్యామలం చేయడమే కూటమి సంకల్పం

## -మంత్రి సత్య కుమార్ యాదవ్





**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అతివృష్టి, అనావృష్టి కారణంగా దుర్భిక్ష ప్రాంతంగా ఉన్న రాయలసీమను సస్య శ్యామలం చేయడానికి దశాబ్దాలుగా ఈ ప్రాంత రైతాంగ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రానున్న వర్షాకాల ఆరంభానికి హంద్రీ నీవా నవీకరణ, లైనింగ్ పనులు పూర్తిచేసి, వరద నీటిని పూర్తి స్థాయిలో సేకరించ డానికి చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఎనుముల వారి పల్లి సమీపాన జల వనరుల శాఖ ఆధ్వర్యంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ చేపట్టిన హంద్రీనీవా లైనింగ్ పనులు మంత్రి సత్య కుమార్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగ సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం, ఆంధ్ర ప్రదేశ్ ను అన్నపూర్ణగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి అమలు జీడిపల్లి రిజర్వాయర్ నుంచి ఈ కాల్వ ద్వారా 2500 క్యూసెక్కుల నీరు పొందడానికి అవకాశం ఉన్న, కేవలం 1000 క్యూసెక్కుల వరకు నీటిని స్వీకరించే పరిస్థితి ఉందన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తి అయిన జీడిపల్లి నుండి కేటాయించిన నీటిని పూర్తిస్థాయిలో తెచ్చుకొని అవకాశం ఉంటుందన్నారు. తద్వారా మన ప్రాంతానికి కేటాయించిన నీటిని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందన్న, ప్రస్తుతం పట్నం రా నాగారెడ్డిపల్లి ప్రాంతాలలో 1600 క్యూసిక్కుల నీరు తీసుకునే అవకాశం ఉన్న కేవలం 400 క్యూసెక్కుల నీటిని మాత్రమే , అలాగే మొలకవేముల నాగారెడ్డిపల్లి, ఒడ్డు కింద తండా చెరువులకు, వైవిఆర్ రిజర్వాయర్కు నీటిని అందించడానికి చర్యలు చేపడతామ న్నారు. హంద్రీనీవా కాలువ పనులకు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం పనులు పూర్తి చేయ డానికి కాలవ్యవధిని నిర్ణయించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. అలాగే మండలంలో నెలకొన్న లో వోల్టేజి సమస్య పరిష్కారానికి చీఫ్ సెక్రటరీ దృష్టికి తెచ్చామని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, ఎంపీటీసీ మంజునాథ్, మాజీ సర్పంచ్ వెంకటర మణ, ఓబిరెడ్డి, ఈదులపల్లి గంగాధర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సోమల ప్రకాష్, సేవే నాయక్ బండి మల్లికార్జున, పతి రెడ్డి, సానేవారి పల్లి నాయుడు, ఆర్డిఓ మహేష్, తహసీల్దార్ నారాయణస్వామి, ఈ ఓ ఆర్ డి దివాకర్, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, ఎస్సీ రాజా స్వరూప్, ఈ ఈ మురళి, డి ఈ వేణు గోపాల్ రెడ్డి, డి ఈ ప్రసాద్, శ్రీకాంత్, షబానా, పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు - మంత్రి సవిత



**రొద్దం, మేజర్ న్యూస్ :** అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతొందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శనివారం రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి గ్రామము నుండి కల్లుకుంట క్రాస్ వరకు 75 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్ నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేస్తున్నామని తెలిపారు. రొద్దం మండల వ్యాప్తంగా ఇప్పటికే 73 పనులు 5 కోట్ల 75 లక్షల రూపాయలతో పనులు పూర్తీ చేశామని మంత్రి తెలిపారు. అదేవిధంగా త్వరలో నల్లూరు నుండి దండేపల్లి క్రాస్ వరకు 1 కోటి 20 లక్షల రూపాయలతో బీటీ రోడ్ నిర్మిస్తామని, దొడగట్ట నుండి డిఆర్ కొట్టాల కొరకు 1కోటి 30లక్షలతో బీటీ రోడ్డు వేయబోతున్నామని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్న నల్లురు నుండి కల్లుకుంట బ్రిడ్జి 2 కోట్ల 80 లక్షల రూపాయలతో అతి త్వరలో పూర్తి చేయబోతున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా, ఇచ్చిన మాట ప్రకారం గానే 4,000 రూపాయలు పెన్షన్ కోడి కూయకముందే లబ్ధిదారులకు ఇస్తున్నామని, ఇచ్చిన మాట ప్రకారం గానే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇంటికి వచ్చి చేరుతున్నాయన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టామని, రొద్దం మండల వ్యాప్తంగా 44 గోకుల షెడ్లు నిర్మించామని, త్వరలో మరిన్ని గోకులాలు నిర్మిస్తామని మంత్రి సవిత తెలిపారు. ఎంజెపి స్కూల్ నిర్మాణానికి 20 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి పనులు జరుగుతున్నాయని, పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ పున:ప్రారంభించి 5 రూపాయలకే పేదవాడి కడుపు నింపుతున్నామన్నారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన కరెంటు అందించడం దొడగట్టలో సబ్స్టేషన్ నిర్మాణం కూడా త్వరలో పూర్తి చేయబోతున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, ఈ చిన్నప్పయ్య, మండల కన్వీనర్ నరహరి, పి చంద్రమౌళి, శ్రీనాథ్ చౌదరి, అధికారులు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పురంలో స్వచ్ఛ "ఆంధ్ర -స్వచ్ఛ దివస్" కార్యక్రమం.. ర్యాలీ

## హాజరైన జిల్లా కలెక్టర్ చేతన్





**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పురపాలక కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ర్యాలీని జండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ టీ యన్ చేతన్ పట్టణంలో హిందూపురం మున్సిపల్ కార్యాలయం నుండి బాలాజీ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. పట్టణ వాసులతో పరిశు భ్రతపై స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని సూచించారు. స్పోర్ట్స్ అధికారులతో కలిసి ఎంజీఎం ఇండోర్ స్టేడియం సందర్శించారు. అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ డిఇ రమేష్ కుమార్, గుడ్డం కోనేరు కి సంబంధించిన నిధులు తొలత గతిన మంజూరు చేయాలని రాబోవు గణేష్ పండుగ నిమజ్జనం లోపు పూర్తి చేసేందుకు చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఆహుడా నుండి నిధులు తెప్పించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ :** హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చేతన్ శిథిలావస్థకు చేరుకున్న భవనాలను పరిశీలించి వాటి మం మ్మతులు చేపట్టాల్సిన అవశ్యకత ఉందని ఎదురవుతున్న సమస్యల గురించి డాక్టర్లు వైద్య కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న అన్న క్యాంటీన్ ను సందర్శించి భోజనం ఎలా ఉందని కొంతమందితో అడిగి తెలుసుకుని అన్న క్యాంటీన్ లోని మెనూ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ సంఘం శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, పలువురు టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# పెనుకొండలో స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్

## పాల్గొన్న మంత్రి సవిత



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో దర్గా సర్కిల్లో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని సోమవారం దర్గా సర్కిల్ నందు పరిసరాలను జోలి శాఖ మంత్రి సవిత శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం విధిగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. వ్యాధులను అరికట్టడానికి, ఆరోగ్యాన్ని రూపొందించుటకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి, మురుగునీరు పోవడానికి సైడ్ కాలువలు శుభ్రపరుచుట, వీధులను శుభ్రపరుచుట, చెత్త కుప్పలు తొలగించుట, గ్రామాలలోని రోడ్డులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుట, అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టుట, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, బ్లీచింగ్, సున్నం నిల్వ చేసుకొనుట దోమల నివారణకు ప్యాకింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేశవయ్య, మునిమడుగు చిన్న వెంకట రాముడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ రాఘవన్, ఎస్సై వెంకటేశ్వర్లు, సోమందేపల్లి ఎస్సై రమేష్ బాబు, లక్ష్మీనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, సిద్దయ్య, గొల్లపల్లి బాబు రెడ్డి, గొందిపల్లి సూర్యనారాయణ రెడ్డి, రఘు, రామలింగ, బిజెపి రామకృష్ణ, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో కుట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభం

**టీడీపీ మండల కన్వీనర్ సోమశేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మహిళల స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంత్రి సవితమ్మ చొరవతో మహిళల స్వయం ఉపాధి కోసం కుట్టుమిషన్ల ద్వారా శిక్షణ కార్యక్రమాల చేపడుతున్నట్లు గోరంట్ల మండల టిడిపి కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు. శనివారం గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీయే మండల నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, కుట్టు మిషన్ల శిక్షణ పై అవగాహన కార్యక్రమం కల్పించారు. గోరంట్ల మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సోమశేఖర్ తో పాటు బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నిడిమామిడి, వార్డు మెంబర్లు రామచంద్ర, నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సోమశేఖర్ మాట్లాడుతూ కుట్టుమిషన్ల శిక్షణ కోసం గోరంట్ల మండలంలో ఐదు సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నామని అందులో గోరంట్ల 4, వానవోలులో 1 మొదటి విడతగా ప్రారంభి స్తున్నామని ఒక్కో సెంటర్లో 20 మిషన్ల ద్వారా 60 మందికి శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అజ్మతుల్లా, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, వృక్షల దేవుడు, రవి మోహన్, చాందు బాషా జయరామ్, కిషోర్ రాయల్, రుద్ర ప్రకాష్, సాగునీటి సంఘం అధ్యక్షులు వేణుగోపాల్, డీలర్ శేఖర్, పసుపులేటి శ్రీనివాసులు, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, డీలర్ రమేష్, రాఘవ నాయుడు, బిజెపి పూల గంగాధర్, శంకర, మరెడ్డి పల్లి నరసింహులు, కసిరెడ్డిపల్లి శంకర్ రెడ్డి, గుంటుపల్లి చంద్ర, గట్టు చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీ నరసప్ప, బంగారు బాబు, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## భూ దోపిడీ చేసి..

**-వాటిని దొబ్బేయడానికి బీసీ కార్డు వాడతారా?**
**-మీరేనా బీసీలు మేమంతా బీసీలు కాదా**
**-భూమి కొలతలు వేయించి న్యాయబద్ధంగా తేల్చుకుందాం రండి**
**-పోలా విమర్శలకు గట్టి కౌంటర్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** తమకు ఎవరు అడ్డు రారని 544 సర్వే నెంబర్లో మీ భూమితో పాటు ప్రజల భూమిని కూడా దోపిడీ చేసి ఆ భూమిని ఎలాగైనా కాజేయాలని బీసీ కార్డుతో మొసలి కన్నీరు కార్చడం పోలా బ్రదర్స్ కే చెల్లునని ఆ వివాదాస్పద స్థల యజమాని గస్తీ ఓం ప్రకాష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏదైనా సమస్య వస్తే బీసీ కార్డు ఉపయోగిస్తారు అంటే ధర్మవరంలో ఉండేది మీరు ఒక్కరేనా బీసీలు మేము బీసీలను కాదా అంటూ ఆయన ప్రశ్నించారు. శనివారం ఎన్జీ హెూమ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గస్తి ఓం ప్రకాష్, అశోక్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గస్తి ఓం ప్రకాష్ మాట్లాడుతూ బీసీలను చెప్పుకునే గిర్రాజు రవి జయ శ్రీ పూల ప్రభాకర్ గద్దం శ్రీనివాసులు తమ తప్పులను తమ భూదోపిడులను పక్కనపెట్టి ఇతరులపై అబండాలు వేయడం మానుకోవాలన్నారు. సర్వేనెంబర్ 554 లో ఉన్న 2ఈ1బి లో 3.15 ఎకరాలు పూల ప్రభాకర్ పోల రంగయ్యకు సంబంధించినది అన్నారు. మిగిలిన 2 ఈ 1సీ లో ఉన్న మూడు ఎకరాలు 2018లో సభ్యుల కాగా ఆ భూమినే చింతమాకుల కృష్ణస్వామి నుంచి తాను కొనుగోలు చేశానన్నారు. పోలా ప్రభాకర్ కొనుగోలు చేసిన భూమి పక్కనే తాను కొనుగోలు చేసిన భూమి ఉండడంతో ఆ భూమిని ఎలాగైనా కాజేయాలని పోలా సోదరులు కుయుక్తులు పన్ని కులం కార్డు బయటకు తీయడం వారి దగా కోరు తనానికి నిదర్శనం అన్నారు. ఇతరుల భూమి తమ భూమిలోకి కలుపుకొని మా భూమి కబ్జా అయిందని అవాస్తవాలు మాట్లాడడం వారికే చెల్లిందన్నారు. బీసీ కార్డుతో పాటు ఇందులోకి రాజకీయ పార్టీలను కూడా లాగి ఒక రకమైన బ్లాక్ మెయిలింగ్ కు తెర లేపడం హాస్యాస్పదమన్నారు. బిసి కులస్తులు మీరే కాదని మేము కూడా కురువ కులానికి చెందిన బీసీలమేనన్నారు. . 28 సంవత్సరాల తర్వాత 2005లో పోల ప్రభాకర్ కి రిజిస్టర్ జరిగిందన్నారు. గతంలో అదే భూమిని ఆక్రమించడానికి వెళితే ఆ ప్రాంత ప్రజలు సిఐ కి ఫిర్యాదు చేయడంతో నీకు ఎలాంటి బడిత పూజ చేశారో ఒకసారి నెమరు వేసుకోవాలన్నారు. ఆయన బదిలీపై వెళ్లడంతో అప్పటినుంచి దోపిడీ చేసిన భూమిని నొక్కేయడానికి అన్నదమ్ములు ముగ్గురు ఒక్కొక్కరు ఒక్కొక్క పార్టీలో చేరుతూ పబ్బం గడుపుతూ ఆ భూమిని కాపాడుకుంటూ వస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా న్యాయబద్ధంగా ఏ సర్వేయర్ తోనైనా కొలతలు వేయించి ఎవరి భూమి వారికి దగ్గర సహకరిస్తే మంచిదన్నారు. మేము కొనుగోలు చేసిన ఈ భూమి న్యాయబద్ధంగా ఉన్నందువలన ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తి ఉండదని ఆయన హెచ్చరించారు.

**ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా....**

తనకు ఏ పార్టీతోను సంబంధం లేదని తనకు జరుగుతున్న అన్యాయంపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు, రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు ఓం ప్రకాష్ పేర్కొన్నారు.

## మహిళల స్వయం ఉపాధి కోసం కుట్టుమిషన్ల పై అవగాహన

**పరిశుభ్రతలో పంచాయతీని ముందంజలో నిలుపుదాం**
**బి కక్కలపల్లి పంచాయతీ కార్యదర్శి యు.హిదయతుల్లా**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండల పరిధిలోని కక్కల పల్లి గ్రామంలో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతుల్లా పంచాయతీని స్వచ్ఛ ఆంధ్రాలో ముందంజలో నిలుపుదామని ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులతో కలిసి నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా మాట్లాడుతూ ప్రతి నెలలో మూడో శనివారం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని జిల్లా అధికారులు, రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని కక్కలపల్లి గ్రామంలో నిర్వహించామన్నారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా కక్కల పల్లి ని స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దాతామన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలకు, పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. గ్రామము లోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని,గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం ఎంత వీలైతే అంత తక్కువ చేయాలన్నారు. ప్లాస్టిక్ కడుపులోకి వెళితే ఆరోగ్యం పాడవుతుందని, మీ ఇంట్లో ఎంత ప్లాస్టిక్ వాడుతున్న దానికి బదులుగా బట్టల బ్యాగులను వాడాలని చీర,పంచెల నుబ్యాగులుగా మార్చుకోవాలని,ప్లాస్టిక్ ను తక్కువగాఉపయోగించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాల ఏర్పాటు దాహార్తిని తీరుస్తుంది

**- సిఎస్డిటి ఈశ్వరయ్య**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చలివేంద్రాల ఏర్పాటు ప్రజల దాహార్తిని తీరుస్తుందని సిఎస్డిటి ఈశ్వరయ్య తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ ఆవరణం పక్కన గల మండల కన్స్యూమర్ ఫోరం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సిఎస్డిటి ఈశ్వరయ్య ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కార్యాలయమునకు గ్రామ పట్టణ ప్రజల నుండి ఎంతోమంది వ్యక్తులు వస్తూ ఉంటారని, ఈ చలివేంద్రం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తదుపరి కన్స్యూమర్ ఫోరం వారిని సిఎస్డిటి అభినందించారు. పట్టణంలో మరిన్ని చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దాతలు ముందుకు వస్తే ఇవి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు గోవిందు, గౌరవ అధ్యక్షులు కుల్లాయప్ప, కార్యదర్శి కాకుమాని రవీంద్ర, కోశాధికారి శుభాన్, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదానం చేయడం దైవ సేవతో సమానం

**- డాన్స్ మాస్టర్ బాబు బాలాజీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వృద్ధులకు అన్నదానం చేయడం దైవ సేవతో సమానమని డ్యాన్స్ మాస్టర్ బాబు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా గల వృద్ధులకు బాబు బాలాజీ పుట్టినరోజు సందర్భంగా తారక్ చేయూత ట్రస్ట్ ద్వారా రాజేంద్రనగర్ లో గల అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటువంటి అవకాశం ఇచ్చిన తారక్ చేయుత ట్రస్టుకు, రాజేంద్రనగర్ ఆశ్రమ నిర్వాహకులకు బాబూ బాలాజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబు బాలాజీ భార్య కమలా బాలాజీ, కుమార్తె రామలాలిత్య, తుకారం, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల నృత్యాలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కదిరి లో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాలు కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం గురువు మానస వారి ఆధ్వర్యంలో కదిరి వేదుకల్లో భాగంగా చిన్నారులు నృత్యం చేసిన వైనం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కూచిపూడి కోలాట నృత్య ప్రదర్శనలతో వారి బృందం అందరినీ అబ్బురపరిచింది. మమ్ములను శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవ వేడుకలకు ఆహ్వానించడం, మా శిష్య బృందం నాట్య ప్రదర్శన చేయడం అదృష్టంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం గురువు మానస తో పాటు శిష్య బృందానికి ప్రశంసా పత్రాలు, సన్మానం, బహుమతులను ప్రధానం చేశారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

**పరీక్ష కేంద్రాలకు ఎనిమిదిన్నర గంటలకే చేరుకోవాలి..**
**మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు**



రామగిరి మేజర్ న్యూస్: రేపటినుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రామగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 5 39 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల, ఆదర్శ పాఠశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షా కేంద్రాలలో బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు పరీక్ష కేంద్ర గదులలో ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు త్రాగునీరు వైద్య సదుపాయాలను కూడా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేపటి రోజు మొదటి రోజు పరీక్ష కావడం వలన విద్యార్థులందరూ 8:30 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అలాగే విద్యార్థులు ఎవరైనా బస్సులో ప్రయాణించినప్పుడు తమ హాల్ టికెట్లు బస్సులో చూపిస్తే వారికి ఫ్రీగా పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. అలాగే పదవ తరగతి రాసే విద్యార్థులందరూ మానసికంగా చాలా ధైర్యంగా ఉండాలని, ప్రశాంతతను కోల్పోకుండా పదవ తరగతి పరీక్షలను దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ అని తెలియచేశారు.

# మంత్రి సత్య కుమార్‌కు వినతులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :హంద్రీనీవా లైనింగ్ పనుల శంకుస్థాపన నిమిత్తం శనివారం మండలానికి వచ్చిన రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు పలువురు వినతి పత్రాలు అందజేశారు. హెచ్ ఎం ఎస్ ఎస్ కాలువ నిర్మాణం కారణంగా వందలాది కుటుం బాలు జీవిస్తున్న మలక వేముల గ్రామ రహదారికి అడ్డంకిగా మారిందని, రాకపోకల నిమిత్తం నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసిన కల్వర్టు తక్కువ వెడల్పు, ఎత్తు ఉన్నందున వాహన రాకపోకలకు అనుగుణంగా లేదని, గ్రామ ప్రజల రాకపోకల నిమిత్తం ప్రత్యేక రహదారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో క్రీడాభివృద్ధి కోసం, క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలంటూ పలువురు యువకులు మంత్రికి వినతిపత్రం ఇవ్వగా ఈ సమస్య తమ దృష్టికి వచ్చిందని ఇండోర్



స్టేడియం నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బాబ్జాన్, రాగూర్, బాబావాలి, ప్రకాష్, ఇమామ్, దాదా పీర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అప్కాస్‌ను యధావిధిగా కొనసాగించాలి..సిఐటియు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను ఆఫ్కాస్ వ్యవస్థలోనే కొనసాగించి, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 62 సంవత్సరాలకు వయోపరిమితి పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యూటీ అమలు చేయాలని కోరుతూ ఈనెల 19వ తేదీన విజయవాడలో ఆఫ్కాస్ ఔట్ సోర్సింగ్ ఫెడరేషన్ ,జేఏసీ ఆధ్వర్యంలో జరుగు రాష్ట్ర ధర్నాలో బిసి వెల్ఫేర్ హాస్టల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులందరూ పాల్గొనాలని కోరుతూ కదిరి డివిజన్ అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారికి బాలాజీ కి సిఐటియు నాయకులు, కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్ . నరసింహులు,సిఐటియు జిల్లా కోశాధికారి,సాంబశివ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇటీవల జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఆఫ్కాస్ వ్యవస్థను రద్దు చేసి ఏజెన్సీ, వ్యవస్థను తీసుకొచ్చి అవుట్సోర్సింగ్ కార్మికులను వారికి అప్పజెప్పుతామని నిర్ణయం చేసినట్టు మీడియాలో కథనాలు రావడం జరిగిందన్నారు. గతంలో ఏజెన్సీ లో ఉండడం వల్ల కార్మికులకు నెలనెలా జీతాలు అందక పిఎఫ్ఐ, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించకుండా కార్మికులు ఇబ్బందులు పెట్టిన అనేక అనుభవాలు ఉన్నాయన్నారు. భారత సుప్రీంకోర్టు అనేక సందర్భాలలో ప్రభుత్వ పథకాల్లో, సంస్థల్లో పనిచేసే కార్మికులకు మినిమం టైం స్కేల్ అమలు చేసి, సమాన పనికి సమాన వేతనం, ఇవ్వాలని చెప్పినా కూడా ప్రభుత్వం కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నా యన్నారు.కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 19వ తేదీన విజయవాడలో జరుగుతున్న రాష్ట్ర ధర్నాలో డివిజన్లోని ఔట్ సోర్సింగ్ కార్మికు లందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముస్తక్, కార్మికులు నిర్మల, మమత,సోము,రఘు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని లోలూరు,ఆకులేడు గ్రామ పంచాయతీలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను ఎంపీడీఓ భాస్కర్ ,తహశీల్దార్ బ్రహ్మయ్య,ఎపీఓ శ్రీదేవి, సర్పంచులు, ఎంపీటీసీలఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రతి గ్రామం,ప్రతి పంచాయితీ పరిశుభ్రంగా వుండేలా చూసుకోవాలని సూచించారు. ఈసందర్బంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.క్లాత్ తో తయారు చేసిన బ్యాగులను వినియోగించాలని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలందరి సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధానికి కృషిచేసి పర్యావరణ అభివృద్ధికి పాటుపడాలని పిలుపుని చ్చారు.అనంతరం పూర్తయిన పలు గోకుల్ షెడ్లను వారు పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,పలుశాఖల అధికారులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర,

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను అధికారులు నిర్వహించారు.శింగనమల పంచాయతీ పరిధిలోని షాపుల నిర్వాహకులతో ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన కల్పించారు.ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రతి ఇంటికి క్లాప్ మిత్రల ద్వారా చెత్తసేకరణ,చెత్త నుండి సంపద తయారీ గురించి ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమునెమ్మ,ఈఓఆర్డీ వెంకటలక్ష్మమ్మ,ఆర్ డబ్ల్యూయస్ ఏఈ రవీంద్రనాథ్ రెడ్డి,ఎంఈఓ నరసింహరాజు,శివ ప్రసాద్,రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యం.ఆది నారాయణ,పంచాయాతి కార్యదర్శి లీలారాణి,స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ అనిల్ కుమార్ యాదవ్ ,ఉపాధ్యాయ సిబ్బంది,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**- బికె పార్థసారథి**

**రొద్ధం, మేజర్ న్యూస్ :** వస్త్ర పరిశ్రమ ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి పేర్కొన్నారు. శనివారం రొద్దం మండల కేంద్రంలో రేణుక గార్మెంట్స్ నూతన పరిశ్రమకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమ ద్వారా 300 మంది మహిళలకు పనులు కల్పిస్తూ వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి వస్త్ర పరిశ్రమ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నరసింహులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలవను వెడల్పు చేయాలి

**జలసాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** జలసాధన సమితి ఆధ్వర్యంలో ఎన్డీఏ చంద్రబాబు ప్రభుత్వం హంద్రీనీవా కాలువను లైనింగును రద్దు చేసి, కాలువను వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తూ, ఇందిరా పార్క్ లో కల్లూరు సుబ్బారావు విగ్రహం వద్ద కరపత్రం విడుదల చేయడం జరిగింది.



అనంతరం ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జలసాధన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

**రొద్దం, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో రామకుమార్, పిఓపిఆర్డి గోవిందప్ప, పీడీ నర్సయ్య, ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని విద్యార్థులకు ప్రజలకు సూచించారు. విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో చెత్తాచెదారాన్ని తొలగించారు.

# మలసముద్రంలో స్వచ్ఛ ఆంధ్ర

## - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండ లంలోని మలసముద్రం పంచా యతి పరిధిలోని గ్రామా లలో ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వఛ



ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ సువర్ణమ్మ, అశ్వర్థ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, ఉపాధి హామీ, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామి కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి...

## వ్యకాసం నాయకులు పెద్దయ్య

**పుట్లూరు, మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పనులను ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ డి.పెద్దయ్య పరిశీలించారు. కూలీలు అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూ గత 6 వారాలుగా పనిచేసినా కూలీలకు డబ్బులు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు.వేసవి కావడంతో నేల గట్టిగా వుందని రోజుకు కూలీ వేతనం 300 పడే విధంగా చూడాలని కోరారు.పనిముట్లు వారానికి 2 సార్లు పదును పెట్టించాల్సి రావడంతో వందలాది రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు.చేసిన పనికి సకాలంలో కూలి డబ్బులు ఇవ్వకపోతే కూలీలు ఎలా బతకాలో ప్రభుత్వం ఆలోచించాలని విమర్శించారు.పని చేసిన కూలీలకు ఏ రోజు చేసిన పనికి అదే రోజు రికార్డు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులు పని చేసిన అనంతరం ఎంత పని చేసారో,ఎంత కూలి వస్తుందో చెప్పేవారు కరువయ్యారని విమర్శించారు.



ఉపాధిహామి పనిదినాలు 200 రోజులు కల్పించి రోజుకు 700 రూపాయలు వేతనం అంవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధిహామి పనిముట్లను కూలీలకు వెంటనే అందివ్వాలని డిమాండ్ చేశారు.పనివద్ద మజ్జిగ, మంచినీళ్లు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, పెద్దిరాజు,సీపీఐ నాయకులు బాలు, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.





# బహుజన బాంధవుడు కాన్షీరాం

## ఘనంగా 91వ జయింతి వేడుకలు

## నివాళులర్పించిన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** దళితుల సంక్షేమం కోసం పాటుపడి బహుజన బాంధవుడు గా ఖ్యాతి గడించిన మాన్యవర్ కాన్షీరాం అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు అన్నారు. సాహబ్ కాన్షీరాం 91వ జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక ఏపీ ఎన్జీఓ హెూమ్ లో ఆయన కాన్షీరాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాల పెత్తనం చెలాయిస్తూ, అరాచక పాలనలో అణగదొక్కబడుతున్న బహుజనులకు సమన్యాయం చేయాలని భావించిన ఆయన ఎన్నో సంస్థలను స్థాపించి, వారికి అండగా నిలిచారన్నారు. నిమ్న జాతులకు అండగా నిలిచి వారిని రాజ్యాధికారం దిశగా తీసుకెళ్లాలని భావించిన ఆయన అంబేద్కర్ ఆశయాలకు బద్ధుడై, అంబేద్కర్ జయంతి రోజున పార్టీని స్థాపించాలని, 1984 ఏప్రిల్ 14న బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించారని తెలిపారు. త్యాగానికి, ఆత్మ గౌరవానికి మారు పేరు అయిన కాన్షీరాంతోనే బహుజనుల జాతి మేల్కొనిందని కొనియాడారు. పార్టీ వ్యవస్థాపకుడైన కాన్షీరాం పార్టీ బాధ్యతలను బెహన్ మాయావతికి అప్పగిస్తే, ఆమె నాలుగు పర్యాయాలు అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ కు ముఖ్యమంత్రి అయ్యారన్నారు. కావున బీఎస్పీ నాయకులు డా. బీఆర్ అంబేద్కర్, కాన్షీరాం, జ్యోతిరావ్ పూలే అడుగుజాడల్లో, బెహన్ మాయావతి నాయకత్వంలో నడిచి వారి ఆశయ సాధనకోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. బహుజనులకు రాజ్యాధికారం వచ్చినప్పుడే అన్ని రంగాల్లో దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

**43 మంది పార్టీలో చేరిక :**

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పార్టీ కోసం శ్రమిస్తున్న తీరును గమనించిన పలువురు ఆయన నాయకత్వంలో పనిచేయడానికి ఇష్టపడి 43 మంది శనివారం బీఎస్పీ పార్టీలో చేరారు. రాయదుర్గం మండలంలోని టి.వీరాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మిలిటరీ మల్లేశ్, గంగప్పతో పాటు నలుగురు, 74 ఉడేగోళం గ్రామానికి చెందిన నింగప్ప, కొల్లప్ప, దుర్గేష్ తో పాటు 16 మంది, కాశీపురం గ్రామానికి చెందిన అజిత్, దేవా,తమ్మన్న, హరిక్రిష్ణతో పాటు 9 మంది, గుమ్మగట్ట మండలం శిరిగేదొడ్డి గ్రామం నుండి కొల్లారి, మైలార, శివకుమార్ తో పాటు 7 మంది, బీటీపీ నుండి నాగరాజు, హనుమంతుతో పాటు 7 మంది పార్టీలో చేరగా, వారికి చిందనూరు నాగరాజు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

**మున్సిపల్ చేర్మెన్ గా ముస్లిం లకు అవకాశం కల్పించాలి:**

ఇటీవల వైఎస్సార్సీపీలో జరుగుతున్న లుకలుకల గురించి విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, అది ఆ పార్టీ అంతర్గత విషయమన్నారు. అయితే రాయదుర్గం పట్టణంలో జనాభా పరంగా రెండవ స్థానంలో ఉన్న ముస్లిం కౌన్సిలర్లు ఒక ఏడాది మున్సిపల్ చేర్మెన్ పదవి అడగడంలో న్యాయం ఉందన్నారు. వారికి కూడా ఒక్కచాన్స్ ఇస్తే ఆ కులాన్ని కూడా గౌరవించిన వారమవుతామని, అలా కాకుండా కేవలం ఓటు బ్యాంకుగా చూడడం సబబు కాదని వ్యాఖ్యానించారు.

**ప్రజాదర్బార్ వల్ల ఒనగూరేదేమీ లేదుః**

ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేపట్టిన ప్రజాదర్బార్ వల్ల సమస్యలతో వచ్చిన ప్రజలకు ఒనగూరేదేమీ లేదని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఎద్దేవా చేశారు. ఇంతకు మునుపు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన అర్జీలకే అతీ గతీ లేదన్నారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిర్వహించిన ప్రజాదర్బార్ అర్జీలకైనా పరిష్కారం దొరికితే సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, నియోజకవర్గ అధ్యక్షులు జయచంద్ర, కన్వీనర్ కృష్ణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాలవను సన్మానించిన వాల్మీకి సంఘం

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** వాల్మీకుల ఎస్టీ జాబితా పునరుద్ధరణ అంశంపై అసెంబ్లీ లో గళం వినిపించిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను రాయదుర్గం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఎన్. బండి కిష్టప్ప, ఉపాధ్యక్షులు మల్లికార్జున (మలకన్న) లు శనివారం శాలువాతో సన్మానించి , అభినందనలు తెలిపారు. అలాగే అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు పార్థసారథి, సింధూరారెడ్డి, గుమ్మనూరు జయరాములు, పార్లమెంటులో మాట్లాడిన తెలంగాణా ఎంపీ డీకే అరుణలకు వారు శుభాభివందనాలు తెలిపారు. రాబోవు అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఎమ్మెల్యేలు, ఎంపీలు కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి వాల్మీకుల 6 దశాబ్దాల చిరకాల వాంఛ నెరవేర్చేలా తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీ.ఎస్.ఎస్. సమితి న్యాయ సలహాదారులు



రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్ , సభ్యులు సిద్ధలింగప్ప, హేమంత్ కుమార్, గంగాధర, మేస్త్రీ మారెప్ప, ఆర్మీ విశ్రాంత ఉద్యోగి జోగప్ప, లక్ష్మీనారాయణ హమాలీ యూనియన్ సభ్యులు అంజి, గంగాధర, తిప్పేస్వామి, అంజినప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు రూ.85వేలు విలువ చేసే వస్తువులు పంపిణీ చేసిన మధుసూధన్ రెడ్డి

శింగనమల,మేజర్ న్యూస్ :దశింగనమల మండలంలోని పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆపాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థి ప్రస్థుతం కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఎన్ . మధుసూధన్ రెడ్డి 85 వేల రూపాయల విలువైన సైన్స్ ల్యాబ్ మెటీరియల్,మ్యాథ్స్ ల్యాబ్ మెటీరియల్,30 జతలు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు తన చేతనైన సహాయం విద్యార్థులకు అందించడం సంతోషకరమని తెలియజేశారు.ఈ పాఠశాలలో చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులంతా చక్కగా చదువుకొని ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని విద్యార్థుల నుండి తాను ఆశిస్తున్నదని అదేనని తెలియజేశారు. ఈకార్యక్రమంలో శ్రీ కాంత్ రెడ్డి, దామోదర్ నాయుడు,పెరవలి సర్పంచ్ రాజు, కెనరా బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ ,వరదరాజులు, నాగేశ్వర్ రెడ్డి మరియు విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలో ములకలేడు కార్యక్రమానికి తరలిరండి

## జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకుల పిలుపు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

వచ్చే విద్యా సంవత్సరంలోపు జిల్లాలోని శెట్టూరు మండలము ములకలేడు గ్రామంలోని బిఆర్ అంబేద్కర్ పాఠశాల (బాలురు) ను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18 చలో ములకలేడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక జడ్పీ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ శెట్టూరు మండలము ములకలేడులో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను 2023లో అప్పటి గురుకుల సెక్రెటరీ అనుమతులు మంజూరు చేశారని, కానీ ఇంతవరకు పాఠశాలను ప్రారంభించలే దన్నారు. ముఖ్యంగా ఎస్సీ జనాభా మండలం మొత్తం 8467 మంది ఉన్నారని,అక్షరాస్యత శాతం 59.64% కలిగి ఉన్నారని, దాదాపు 240 మంది విద్యార్థులు ఇక్కడ చదువు కోవడానికి అవకాశం ఉందన్నారు.

2024 విద్యా సంవత్సరానికి ములకలేడు గురుకుల పాఠశాలలను ప్రారంభించాలని జిల్లా దళిత, గిరిజన సంఘాల నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అనంతపురము జిల్లాలో కరువు, పేదరికం, నిరక్షరాస్యత ఎక్కువగా వుండడం, ఎక్కువమంది వలసలు వెళ్ళడంతో పేద విద్యార్థులు చదువకు దూరం కాకుండా వుండేందుకు, హాస్టల్ ను ప్రారంభించాలని, 5వ తరగతి ప్రవేశ పరీక్షకు 12 వేల మంది దాకా హాజరయ్యారని, దీన్నిబట్టి చూస్తే గురుకుల పాఠశాలలలో ప్రవేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత ఆసక్తి చూపుతున్నారో అర్థమవుతుందన్నారు.

సెట్టూరు సాంఘి సంక్షేమ హాస్టల్ బిల్డింగ్ ఖాళీ గా ఉందని,ప్రస్తుతం క్లాసు రూమ్లు, ఆఫీసు రూములు అన్నీ సౌకర్యంగా వున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం లోపు వెంటనే గురుకుల పాఠశాలను ప్రారంభించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే పి నారాయణస్వామి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న, ఎంఎస్ఎఫ్ నగేష్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక శాంత కుమార్, యువసేన జిల్లా అధ్యక్షులు శీన, ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి, నాయకులు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## డ్వాక్రా సంఘ సభ్యులకు రూ.18.50 లక్షల చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** స్వయం సహాయక (డ్వాక్రా) సంఘ సభ్యులకు మంజూరైన రూ.18.50 లక్షల చెక్కును ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శనివారం తన స్వగృహంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఏపీఎం మరియు ఇంచార్జి ఏసీ గోవిందప్ప టీడీపీ రాయదుర్గం మండల కన్వీనర్ హనుమంతు, నాగల్లి రాజు పొదుపు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ :** అనారోగ్యానికి గురైన, చికిత్స పొందుతూ ఆసుపత్రుల్లో మృతి చెందిన పేద కుటుంబాలను ఆదుకోవాలనే తలంపుతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మంజూరు చేయించిన సీఎం రిలీఫ్ ఫండ్ (ముఖ్యమంత్రి సహాయనిధి) చెక్కులను శనివారం తన స్వగృహంలో బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. బొమ్మనహాళ్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గిరిబాబు అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, వైద్య సేవలకు అయిన ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయించిన రూ.6 లక్షల చెక్కును మృతుడి భార్య విమలకు అందజేశారు. అలాగే డి.హీరేహాళ్ మండలం పులకుర్తి గ్రామానికి చెందిన హనుమంతప్పకు రూ.45,800 ల చెక్కును అందజేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై అవగాహన



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శనివారం రోజున మానవహారంగా ఏర్పడి విద్యార్థి,విద్యార్థినీలతో కలిసి స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మీనుగా లలితమ్మ, ఎంపీడీవో కుళాయి స్వామి, స్థానిక పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు పిడి. అప్పలప్ప , వెల్ఫేర్ అసిస్టెంట్ రామేశ్వరి, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు స్వచ్ఛ్ ఆంధ్రా ,స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.ఇంటి పరిసర ప్రాంతాలలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పారిశుద్ధ కార్మికులతో కలసి శనివారం రోజున ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ ప్రారంభించాలని పంచాయతీరాజ్, మరియు గ్రామపంచాయతీ అధికారులు మన ఇంటి పరిసరాలను మనమే శుభ్రం స్వచ్ఛతను పాటించాలని ఆదేశించారు. అందులో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో అవగాహన కల్పించి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త సేకరించాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా కూడేరు మండలం నందు అన్ని గ్రామపంచాయతీల నందు పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో క్లాప్ మిత్ర లతో మండల విద్యా కార్యాలయం ముందు ఉన్నటువంటి చెత్తా చెత్తారని మరియు ఇంటి నుంచి చెత్త సేకరించి గ్రామంలోని ఎస్డబ్ల్యూపీసీ షెడ్లకు తరలించడం జరిగింది.అలాగే కూడేరు గ్రామపంచాయతీ నందు ఎంపీడీవో కుల్లాయి స్వామి , ఈవోఆర్డి రాధాకృష్ణ ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలకు, షాపుల యజమానులకు, తోపుడు బండ్ల వారికి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఇంటి నుంచే తడి చెత్త ,పొడి చెత్త వేరుచేసి క్లాప్ మిత్రలకు అందించి స్వచ్ఛ ఆంధ్రా , స్వచ్ఛ దివాస్ కార్యక్రమా కలను సహకారం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగా లలితమ్మ, ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఈ ఓ ఆర్ డి రాధాకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ నాగ దివ్య, పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుల పిడి అప్పలప్ప, ఏఎన్ఎం లు , వెల్ఫేర్ అసిస్టెంట్ రామేశ్వరి, డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పారిశుద్ధ కార్మికులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాన్సిరాం ఆశయాలను కొనసాగిస్తాం : ఎమ్మార్పీఎస్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** బడుగు, బలహీన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపించిన మహనీయుడు కాన్సిరాం ఆశయాలను కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా సి తిరుపాలు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో బలహీన వర్గాల హక్కుల పోరాటయోధుడు మాన్యశ్రీ కాన్సీరామ్ 91వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు మాట్లాడుతూ కాన్సీరామ్ పీడత వర్గాల సామాజిక న్యాయం ,సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి, అన్ని సమస్యలకు రాజ్యాధికారంతోనే పరిష్కారమని భావించి బడుగు బలహీన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపిన మహానుభావుడు అని కొనియాడారు. బహుజన సమాజ్ పార్టీని స్థాపించి, దళితుల బలహీన వర్గాల ఓట్లను ఒకే తాటిపైకి తీసుకొచ్చాడని కొనియాడారు. ఈ వర్గాలకు రాజకీయలలో పెద్దపీట వేసి రాజకీయ చైతన్యవంతులను చేయడంలో కీలక పాత్ర పోషించి



మొట్టమొదట 1993లో ఉత్తరప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ 67 స్థానాలు గెలిచి ప్రతిపక్ష పార్టీగా అవతరించే విధంగా కృషి చేశాడన్నారు. బలహీన వర్గాల వారు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సింగనమల పాండు, భాను ప్రకాష్, మన్నల ఓబులేసు, నాగభూషణం, వెంకటేష్ గౌడ్, ఆనంద్, నరేష్, హరి ఓబులేసు, రాయుడు, మధు, వెంకటేష్, భాష తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసే వస్తువుతో వినియోగదారుడి జీవనశైలి మారుతుంది

**పుట్టపర్తి, పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై పర్యావరణ సంబంధించి అంశం ఉంటుందని అందులో తయారీకి ఉపయోగించే పదార్థాల నుండి తయారీ సమయంలో విడుదలయ్యే కాలుష్యం వరకు ఆ వస్తువు తిరిగి ఉపయోగించడానికి వీలవుతుందా లేక పర్యావర ణానికి ముప్పుగా వాటిల్లుతుందా అనే అంశము వినియోగదారుడు గుర్తుంచు కొని ప్రవర్తించినప్పుడే స్థిరమైన జీవనశైలికి అవకాశం ఉంటుందని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం మార్చి 15 న కన్స్యూమర్ ఇంటర్నేషనల్ సభ్యులు, అనుబంధ సంస్థలు కలిసి ప్రపంచ వ్యాప్తంగా స్థిరమైన జీవనశైలికి కేవలం మార్పు అనే నినాదంతో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం సత్యసాయి జిల్లా జగరాజుపల్లి మోడల్ హై స్కూల్ నందు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గురునాథా అధ్యక్షతన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి వినియోగదారుల హక్కుల రక్షణ, బాధ్యతలు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే వినియోగదారులకు సరైన న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం లో భాగంగా స్థిరమైన జీవనశైలికి కేవలం మార్పు అన్న అంశంపై నేడు




ప్రపంచవ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నారని వీటిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అంతే కాకుండా మార్పు మన నుంచి మొదలు కావాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం అవసరంలేని పదార్థాలను కొనుగోలు చేయకుండా ఉండడం పెళ్లిళ్లు సెలవులు బర్త్డే పార్టీల పేరుతో జరిగే ఆహార వృధాను అరికట్టడం లాంటివి చేయాలని తెలియజేశారు.అనంతరం ప్రిన్సిపాల్ గురునాథ మాట్లాడుతూ విద్యార్థులు ఏ వస్తువు కొన్న వాటిపై ఎమ్మార్పీ, తయారైన తేదీ మరియు వస్తువు ఎంతవరకు ఉపయోగిం చవచ్చు ఆ తేదీని కూడా తప్పకుండా గమనించాలని, మోసపూరిత ప్రకటనలు చూసి మోసపోకుండా ఉండాలని తెలియజేశారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాలలో కాలుష్యాన్ని వెదజల్లే వస్తువులను వాడకుండా విద్యార్థులు జాగ్రత్త వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రామ్మోహన్ రెడ్డి ప్రతిమ సురేఖ పిడి అంజన్ బాషా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 23న రాయలసీమ మాలల సింహ గర్జన

### తిరుపతిలో నిర్వహించే సింహగర్జనకు తరలిరండి

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 23వ తేదీన తిరుపతి లోని నెహ్రూ మున్సిపల్ స్కూల్ గ్రౌండ్ నందు రాయలసీమ మాలల సింహగర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు నాయకులు తెలిపారు. శనివారం పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నందు సింహ గర్జనకు సంబంధించిన కరపత్రాలు నాయకులు ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కి విరుద్ధమని పేర్కొన్నారు ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని అలా చేయాలంటే పార్లమెంటులో 341 అధికరణను సవరించాలని తెలి పారు. రిజర్వేషన్లు అంటరానితనాన్ని ఆధారంగా ఇచ్చారు కానీ ఆర్థిక పరంగా కాదన్నారు. సమావేశాల్లో ఎస్సీ



వర్గీకరణ రద్దు చేయాలి కమింగ్ కమిషన్ రద్దు చేయాలి పెరిగిన జనాభా మేలుకు రిజర్వేషన్లు పెంచాలి, ఖాళీగా ఉన్న రెండు లక్షల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలనీ డిమాండ్ చేస్తూ సింహగర్జన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాయలసీమ వ్యాప్తంగా ఉన్న మాలలు, మాల మహానాడు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిచ్చుల రామచంద్ర, పి. శ్రీనాథ్, కే. రామచంద్ర, కదిరి త్యాగరాజు, ముని, నరేష్, ఆంజనేయులు, సూర్య నారాయణ, ముని స్వామి, బాల వేమయ్య, శ్యామ్, ఇతర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## విద్యుత్ ఒప్పందాలను కూటమి ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ డిమాండ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విద్యుత్ ఒప్పందాలను కూటమి ప్రభుత్వం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు గతంలో వైసిపి ప్రభుత్వం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సేకీ) ద్వారా ఆదాని సంస్థల నుండి 7 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని చేసుకుందన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలకు రూ. 1, 750 కోట్ల ముడుపులిచ్చి ఒప్పందం చేసుకున్నట్లు అమెరికా న్యూయార్క్ ఈస్టన్ డిస్టిక్ కోర్ట్ లో కేసు నమోదు అయిందన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు విద్యుత్ భారాన్ని తగ్గిస్తామని చెప్పడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎట్టకేలకు సేకి ఒప్పందం రద్దు కుదరదని గురువారం విద్యుత్ రంగంపై సభలో జరిగిన చర్చల్లో ఈ విషయంపై స్పష్టత ఇవ్వడం జరిగిందన్నారు.



తుదకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ఒప్పందం సభ బే అని స్పష్టం చేసిందన్నారు. ఒప్పందాలపై సంతకాలు పెట్టాక వెనక్కు తీసుకుంటే పెనాల్టీలు కట్టడంతోపాటు విశ్వసనీయత పోతుందని అందువలన వాటిని కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది అని శాసనసభ సాక్షిగా చెప్పడంపై ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. అర్హులైన పేదలందరికీ షరతులు లేకుండా ఇంటి స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది లబ్ధిదారులకు ఇల్లు కేటాయించకుండానే బ్యాంకుల ద్వారా ఈఎంఐలు కట్టాలని నోటీసులు వస్తున్నాయి వడ్డీ భారం కూడా అధికంగానే ఉందన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి బ్యాంకు బకాయిలను రద్దు చేసి వారికి న్యాయం చేకూర్చవలసిందిగా కోరారు.



## సిఎస్ఐ హోలీ ట్రినిటీ చర్చిలో బైబిల్ ప్రదర్శన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని సి ఎస్ ఐ హోలీ ట్రినిటీ చర్చ్ లో రెండు రోజులపాటు జరగనున్న బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి "బైబిల్ ప్రదర్శన అమ్మకము" రెవరెండ్ పిడిఎస్ జె. బెన్హర్, ఆగ్జిల్లరీ వైస్ ప్రెసిడెంట్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి క్రైస్తవ సోదరి, సోదరుడు తప్పనిసరిగా బైబిల్ కొనుగోలు చేసి యేసయ్య గురించి తప్పక చదవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో రెవరెండ్ కే జాన్ విక్రమ్, ఏపీ ఆక్సిలరీ సెక్రటరీ, స్థానిక బ్రాంచ్ ప్రెసిడెంట్ బ్రదర్ వరప్రసాద్ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ జాన్ సుధీర్, ట్రెజరర్, రెవరెండ్ సంపత్ కుమార్, జెడ్ దేవరాజు, పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే, ట్రెజరర్ పాస్టర్. కె.జీవన్ బాబు స్థానిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## చియ్యేడు గ్రామంలో పోషణ్ మేళా



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం చెడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో ఐటీసీ సహకారంతో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా పోషణ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గంగాధర్ రెడ్డి, ఐసిడిఎస్ లీలావతి, ఐజిడి కోఆర్డినేటర్ ఎం. ధరగయ్య, చియేడు పాఠశాల హెడ్మాస్టర్ విజయ్ కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ రామాంజనేయులు, విలేజ్ సెక్రెటరీ పద్మావతి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, బాలింతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐ జి డి జిల్లా కోఆర్డినేటర్ ఎం. ధరగయ్య మాట్లాడుతూ ఈ పోషణ మేళా 12గ్రామాలలో ఈనెల 12వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరుపుతున్నామని తెలిపారు. ఈ పోషణ మేళా ల కు 402 మంది పురుషులు, మహిళలు పిల్లలు పాల్గొని, ఎత్తు, బరువు కొలతలు పరిశీలించుకున్నారు. అనంతరం ఆటలు పోటీల్లో గెలుపొందిన వారికి, పౌష్టికాహారం గురించి క్విజ్ పోటీలను నిర్వహించామని, గెలిచిన వారికి బహుమతులు, న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేశామని తెలిపారు. ఆహారపు అలవాట్లు , సూక్ష్మ పోషక ఆహారం, అయోడిన్ లోపం వల్ల కలుగు అనారోగ్యాల గురించి అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజిడి స్టాఫ సుదర్శన్ రెడ్డి, మహమ్మద్, పోతులయ్య, రహేన, రమణమ్మ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**పరిగి మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు శనివారం బీసీ సంక్షేమం ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమంజౌళి %డ% వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు పరిగి మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కలుసుకొని పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ప్యాడ్స్ అందజేశారు .టీడిపి నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్ష సమయంలో నూతన ఉత్సాహం నింపిన వారవుతామని విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని విద్యార్థులందరూ చక్కగా చదువుకొని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని విద్యార్థి భవిష్యత్తుకు పునాది ఈ పదవ తరగతి అని జీవితంలో అందరూ సేవాభావం కలిగి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి మారుతి పరిటాల శివ టిడిపి నాయకులు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

### జిల్లాలోని అన్ని గ్రామాలకు

# గుండాల తాండ ఆదర్శంగా నిలవాలి

**గ్రామాన్ని స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దాలి**

**ప్లాస్టిక్ వాడకం తక్కువ చేయాలి : జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి.**

**గుండాల తాండలో జిల్లా స్థాయిలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని గ్రామాలకు గుండాల తాండా గ్రామం ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. గుంతకల్లు మండల పరిధిలోని గుండాల తాండా గ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా చెత్త నుంచి సంపద తయారు కేంద్రం (ఎస్డబ్ల్యూపిసి షెడ్) వద్ద ఎన్ఎడిఈపి కింద కంపోస్టు పిట్స్ కి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. అక్కడే చెట్టు నాటి నీరు పోశారు. అనంతరం గ్రామంలో లబ్ధిదారురాలు కేసులమ్మ ఇంటి వద్ద వ్యక్తిగత సోప్ పిట్ ను ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో అంగన్వాడీ స్కూల్ వద్ద రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఆ తరువాత కమ్యూనిటీ సోప్ పిట్ కు భూమి పూజ చేశారు. అనంతరం 11 మంది లబ్ధిదారులకు ఏపీఎంఐపీ కింద స్ప్రింక్లర్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. తదనంతరం లబ్ధిదారురాలు మంగమ్మ తోటలో కంపోస్టు పిట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని గుండాల తాండా గ్రామంలో నిర్వహించామన్నారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా గుండాల తాండాను స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దాలని, ఇక్కడ అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కలలు కన్న విధంగా గ్రామంలో ఆదాయం రెండింతలు, మరింత ఎక్కువ కావాలన్నారు. ఇందుకు అధికారులంతా కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచాలన్నారు. జిల్లాలకు ర్యాంకింగ్ లు ఇస్తున్నారని, పరిశుభ్రతలో జిల్లా రాష్ట్రంలో నాలుగవ స్థానంలో ఉందన్నారు. ఏ పనిలోనైనా జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబ కార్యక్రమం అనే కార్యక్రమంలో జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద గిరిజనుల గ్రామాలను బాగు చేయాలని ప్రతి జిల్లాకు 3 నుంచి 5 గ్రామాలను ఎంపిక చేసి అన్ని రకాల లాభాలు అందజేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల తాండా గ్రామం కూడా ఉందని, ధర్తీ ఆబ అనేది చాలా మంచి కార్యక్రమం అన్నారు. గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు, ఇంటికి, పొలానికి విద్యుత్ కనెక్షన్స్, జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కొళాయిలు, సోలార్ ప్యానల్స్ ని రూఫ్ టాప్ లో ఏర్పాటు చేసుకోవడం, సంపూర్ణంగా హెల్త్ చెకప్, ప్రతి ఇంటికి గ్యాస్ సిలిండర్, హాస్టల్ ఫెసిలిటీ, నైపుణ్య శిక్షణ, వ్యవసాయం, ఉద్యాన వ్యవసాయం, వాటి కింద కింద డ్రిప్ ఇరిగేషన్ పంపిణీ, గ్రామస్థాయిలో వివిధ శిక్షణ శిబిరాలు, ఇంటింటికి చెత్తను తీసుకెళ్లే కార్యక్రమం చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం గ్రామంలో మొదలైందని, గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్య శిక్షణ కింద 68 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. వేసవికాలంలో పనుల నిమిత్తం వలస వెళ్లడం జరుగుతుందని, ప్రభుత్వం ఉపాధి హామీ కింద పనులను కల్పిస్తోందన్నారు. రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ద్వారా మీరు వాడిన నీళ్లను మళ్లీ మీకు ఉపయోగపడేలా చాలా మంచి కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు బట్టల బ్యాగ్ లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో భాగంగా 9 మంది లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. తదనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి గర్భవతులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే తమ్ముడు నారాయణ స్వామి, ఎంపిపి మాధవి, సర్పంచ్ మోతమ్మ, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, డీఎల్డిఓ విజయలక్ష్మి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏడిఏ ఫిరోజ్ ఖాన్, తహసీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ శ్రీకాంత్ చౌదరి, పంచాయతీ సెక్రెటరీ శివ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి వందరోజుల ఉపాధి పనులు కల్పించాలి

### ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి వందరోజుల ఉపాధి పనులు కల్పించి, వలసలు నివారించాలని డిమాండ్ చేస్తూ ఈనెల మార్చి 15 నుంచి 19 తేదీ వరకు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనుల దగ్గర ఉపాధి స్కూటర్ యాత్రలు నిర్వహిస్తున్నట్లు కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి తెలిపారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి స్కూటర్ యాత్ర లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉరవకొండ మండలంలో కేవలం నాలుగు గ్రామాలలో 160మందికి మాత్రమే ఉపాధి హామీ పనులు కల్పించినట్లు చెప్పారు. మిగిలిన 23 గ్రామాలలో కనీసం ఒక్కరు కూడా ఉపాధి పనులకు వెళ్ళని పరిస్థితి నెలకొందన్నారు. అదేవిధంగా విడపనకల్ మండలంలో రెండు గ్రామాల్లో 35 మంది, వజ్రకరూర్ మండలం రెండు గ్రామాల్లో 45 మంది కూలీలకు పనులు కల్పించారంటే ఉపాధి హామీ పథకం పట్ల అధికారులు ఎంత నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారో అవగత మవుతోందని మండిపడ్డారు. మండలంలోని రేణుమాకులపల్లి గ్రామ పొలాల్లో ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించగా అక్కడ కేవలం 14 మంది మాత్రమే పనుల్లో ఉన్నట్లు తెలిపారు. ఉపాధి కూలీలకు గత మూడు నెలల కాలంగా బిల్లులు అందడం లేదని వాపోయారు. పెండింగ్ లో ఉన్న రూ.48కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు పనిముట్లతో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మార్చి 20, 21వ తేదీలలో ఎక్కడికక్కడ సచివాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. అప్పటికి స్పందించకపోతే జిల్లా కలెక్టరేట్ కేంద్రంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌలు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, జిల్లా కౌలు సంఘం నాయకులు వెంకటేశులు, మండల నాయకులు మురళి, రవి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రో ఫారెస్ట్ పై అవగాహన



**గుత్తి, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని విరుపాక్షి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఆగ్రో ఫారెస్ట్రీ 2024-25 ప్రోగ్రాంలో భాగంగా, స్థానిక వనరుల పై శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆగ్రో ఫారెస్ట్రీ ప్రోగ్రాం 2024 -25లో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా జరిగిన సందర్భంగా రైతులను ఆహ్వానించి వచ్చే సంవత్సరం నందు ఆగ్రో ఫారెస్ట్ పైన రైతులతో సలహాలు సూచనలు తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి రెండు వందల మంది రైతులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేయడానికి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని వక్తలు పేర్కొన్నారు. అనంతరం ప్రాజెక్టు అమలు, కార్బన్ క్రెడిట్స్, పర్యవేక్షణ, ఒప్పందాలు, విస్తరణ ప్రయోజనాలు, శిక్షణల గురించి రైతులకు వివరించడం జరిగినది. గ్రామాలకు కార్పొరేట్ మద్దతు లభించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా చాలా మంది రైతులకు ఈ రకమైన కార్యక్రమాలు అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఫీప్సోల్ నుండి పెంచల్ కుమార్ ఇఫ్కో నుండి మహబూబ్ వలి, సే ట్రీస్ సీఈఓ, హ్యాండ్స్ సీఈఓ, డ్రిప్ ఇరిగేషన్ ప్రయోజనాలను వినియోగించుకోవడం, అడవి జంతువుల దాడులను నివారించడానికి బయోఫెన్సింగ్ పద్ధతిని ఆచరించడంపై ప్రాముఖ్యత గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవీ శాఖాధికారులు, స్ట్రీస్, రీజనల్ మనేజర్ మనోహర్ ప్రోగ్రాం మేనేజర్ పీరావలి హాండ్స్ సీఈఓ యం నారాయణస్వామి పీ సిఓ శివ, తదితరులు పాల్గొన్నారు.

# చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీలో కాలవ భరత్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** గురువులు బోధించిన పాఠాలను సక్రమంగా నేర్చుకుని, తల్లిదండ్రుల ఆశయాల మేరకు చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ విద్యార్థినులకు సూచించారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పదవతరగతి చదువుతున్న విద్యార్థినులకు సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ సహకారంతో సమకూర్చిన పరీక్షా సామాగ్రిని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివి పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత చెంది, మీపై నమ్మకముంచిన తల్లితండ్రుల కోరికను తీర్చాలని, తద్వారా మీరు కూడా



ఉన్నత చదువులు చదివి, దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పత్యేకాధికారి వెంకటలక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, తాలూకా అధ్యక్షులు కుమార్, ఆకలి బంధం సేవా సంస్థ అధ్యక్షులు నాగయ్య, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలందరూ సహకరించాలి.. సర్పంచ్ రామాంజనేయులు



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల పరిధిలోని సిద్ధరాచర్ల పంచాయతీలలో సర్పంచ్ సాకే రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సాకే కుల్లాయప్ప, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో స్వచ్ఛ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించారు.ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం సర్పంచ్ సాకే రామాంజనేయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్ కవర్లలోని ఆహార పదార్థాలు తినకూడదని అదే విధంగా ప్లాస్టిక్ బాటిల్లో నీరు తాగకూడదని విద్యార్థులకు అవగాహన కల్పించారు .ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.క్లాత్ తో తయారు చేసిన బ్యాగులను వినియోగించాలని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలందరి సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధానికి కృషిచేసి పర్యావరణ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.గ్రామంలోని షాపులు,దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ నష్టాలపై అవగాహన కల్పించారు.ప్రజలందరి సహకారంతో సిద్ధరాచర్ల గ్రామపంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ఉండేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాకే కుళ్లాయప్ప,ఉపాధ్యాయులు గోపాల్ నాయుడు. శ్రీధర్, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది హరి కుమార్ రెడ్డి,కిష్టప్ప,శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం పుస్తకాన్ని ఆవిష్కరించిన డి.ఎస్.పి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి ఎస్ మహబూబ్ బాషా చేతుల మీదుగా దివ్యాంగుల హక్కుల చట్టం (తెలుగు అనువాదం), 2016 పుస్తకం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షఫీ మరియు లీగల్ అడ్వైసర్ "జెన్నే ఆనంద్" ఉమ్మడి అనంతపురం జిల్లాల కో-ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి మరియు కార్యదర్శి రసూల్, జిల్లా అధికార ప్రతినిది పెద్దన్న, జిల్లా దివ్యాంగుల మాహిళా నాయకురాలు లక్ష్మీదేవి, ఎం ఆర్ పి ఎస్ నాయకులు లక్ష్మన్న, పక్కిరప్ప, మరియు చంద్ర, సుధాకర్, ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం జిల్లాలో మహిళ వికలాంగుల పైన అనేక చోట్ల దాడులు, అత్యాచారాలు జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ డి.ఎస్పీ ని ప్రత్యేకంగా కలవడం జరిగింది. అంతేకాకుండా 2016 వికలాంగుల హక్కుల చట్టంలోని సెక్షన్లను విరివిగా ఎఫ్ఐఆర్ చేసి కేసు బుక్ చేయాలని సార్ తో చెప్పడం జరిగింది. స్పందించిన డి.ఎస్.పి కచ్చితంగా వికలాంగులకు సరైన న్యాయం చేస్తామని దివ్యాంగులు ఎవరొచ్చినా కూడా అందరికీ కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది. తర్వాత సార్ గారికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.

## దివ్యాంగులకు పరికరాల అందజేత



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం జిల్లా త్వరిత చికిత్స కేంద్రం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పిబి దేవి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ఆధ్వర్యం లో డా.జి .నారాయణస్వామి జిల్లా లోని దివ్యాంగ పిల్లలకు గల అభివృద్ధిలో జాప్యం,వయసుకు తగ్గట్టుగా అభివృద్ధి చెందక పోవటం,నాడీ సంబంధిత సమస్యలు,వంకర పాదాలు,నడుము భాగం సరిగ్గా అభివృద్ధి చెందకపోవడం ఇలాంటి సమస్యలు గల 0-18 పిల్లలకు ఒమేగా రిహాబ్ ఫెడరేషన్ , బెంగళూరు వారి సహకారంతో క్యాంప్ నిర్వహించి గత నెలలో 20 మందికి ఉచితంగా దాదాపు 2.10 లక్షల విలువ చేసే ఆర్థోటిక్ పరికరాలు ఇవ్వడం జరిగింది. తదుపరి ఈ రోజు కార్యక్రమం లో మరో 15 మంది దివ్యాంగ పిల్లలకు ఆర్థోటిక్ పరికరాలు ఇవ్వడం జరిగింది . అలాగే వినికిడి లోపం గల 5 మంది పిల్లలకు వినికిడి యంత్రాలు ఇవ్వడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఈ పరికరాలు అందించిన ఒమేగా రిహాబిలిటేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ మాట్లాడుతూ దివంగ్య పిల్లలను గుర్తించిన వెంటనే వైదులను సంప్రదిస్తే ప్రాథమిక దశలోని చికిత్స ఇవ్వడం సులభ తరం అవుతుందని తెలియజేశారు అలాగే ఎముకలు మరియు కీళ్ల విభాగం ఆచార్యులు డా .ఆత్మారాం మాట్లాడుతూ పరికరాలు ఎలా వాడాలో తల్లిదండ్రులకు వివరించారు. ఒమేగా రిహాబ్ ఫెడరేషన్ ఫౌండర్ దినేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకి రెగ్యులరగా ఈ పరికరాలు వాడాలని అప్పుడే మంచి ఫలితం ఉంటుంది అని చెప్పారు .ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థోవిభాగం హెచ్ ఓ డి డాక్టర్ ఆత్మరామ్, మేనేజర్ రజిత,పీడియాట్రిషియన్ డా .శ్రీ విద్య ,ఫిజియోథెరపిస్ట్ దరీశ మరియు డి ఈ ఐ సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని తరలించవద్దు.

### పుట్టపర్తి ఏపీజీబీ మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన ఆర్.సి.పి నాయకులు




**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** కడపలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి మార్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశారు. పుట్టపర్తిలో శనివారం మధ్యాహ్నం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులతో కలిసి బ్యాంకు మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కడప కేంద్రంగా సేవలందిస్తున్న బ్యాంకు ను అమరావతికి మార్చడం వల్ల ఈ ప్రాంత అభివృద్ధికి విఘాతం కలుగుతుందన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాయలసీమ వెనుకబాటుతనాన్ని గుర్తించి, పరిశ్రమలు ఉపాధినిచ్చే కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం కార్యాలయాలను తరలించడం దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే స్పందించాలని కడపలోనే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి పుట్టపర్తి మండల కార్యదర్శి శంకర, నాయకులు చంద్ర ,కృష్ణారెడ్డి ,చిన్న నరసింహుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### పరమశివుడి రూపంలో

# గుండు నాగప్పస్వామి..

### భక్తుల కోర్కెలు తీర్చిమహిళలు కొంగు బంగారం..



**కూడేరు మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని, కోర్రకోడు,చోళ సముద్రం గ్రామాల మధ్య పూర్వకాలంలో వెలిసియున్న గుండు నాగప్ప స్వామి భక్తుల కోర్కెలు తీర్చు మహాశివుడు మెడలో వెలిసియున్న నాగేంద్రుని రూపంలో కొన్ని శతాబ్దాల క్రితం ఈపుణ్యస్తలమైన కొర్రకోడు, చొలసముద్రము గ్రామాల మధ్యన వెలసినాడు. స్వాములవారిని దర్శించుకోవడానికి అనంత పురం జిల్లాలోని అనేక గ్రామాలతో పాటు, కర్నాటక రాష్ట్రం నుండి వేల సంఖ్యలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నాగలచవితి పురస్కరించుకొని నాలుగు వారాల తోపాటు మహిళా భక్తులు పాలు పోస్తూ భగవంతుణ్ణి భక్తిశ్రద్ధల తో పూజిస్తుంటారు, స్వామి వారిని కొలిచే భక్తులకు ఎటువంటి సమస్యలు అయినా భక్తులు కోర్కెలు తీరుస్తున్నాడని అక్కడ వారి గట్టి నమ్మకం, సంతానం కలగని వారికి సంతానాన్ని ప్రసాదిస్తున్నాడని, వివాహం కానివారికి వివాహభాగ్యం కల్పిస్తూఅనారోగ్యంతో బాధపడుతున్న వారికి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ భక్తుల కొంగుబంగారమై వెలుగుచున్నాడు అని భక్తుమండలి విశ్వాసంకావునా ఫిబ్రవరి 18 వ తీదీన శ్రీ గుండు నాగప్పస్వామిని దర్శించి తీర్థప్రసాదాలు అందుకొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ప్రార్థిస్తూ గుండ నాగప్ప స్వామి భక్తమండలి వారు ప్రజలను కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆశా వర్కరుకు తీవ్ర గాయాలు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని మహిళా హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ పద్మావతి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. సలకం చెరువు నుండి శింగనమలకు వ్యాక్సిన్ తీసుకొని వస్తుండగా చిన్నమట్లగొంది వద్ద ద్విచక్ర వాహనంపై నుండి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. శింగనమల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.

## కోర్టు ఉత్తర్వులతో ఇళ్ళు కూల్చివేత

### బాధితులతో కలసి కూల్చివేతను అడ్డుకున్న టిడిపి నాయకులు

### అరెస్టు చేసి స్టేషను కు తరలించిన పోలీసులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కోర్టు ఉత్తర్వులు మేరకు అనంత రూరల్ మండలం ఏ నారాయణపురం పంచాయతీ పాపంపేట పరిధిలోని సర్వేనెంబర్ 106 /1 68 సెంట్లు లో నిర్మించుకున్న ఇళ్లను రెవెన్యూ ,పోలీస్ అధికారులు తమ సిబ్బందితో వెళ్లి జెసిబి లతో కూల్చి వేశారు. ఈ సందర్భంగా కూల్చివేతలను బాధితులతో కలిసి టిడిపి నాయకులు అడ్డుకోగా, వారిని పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో కేశవ నాయుడు, తహ సిల్దార్ మోహన్ కుమార్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం 25 కుటుంబాలు పాపంపేట సర్వే నెంబర్ 106 / 1 లోని నా భూమిలో 68 సెంటల్లో కొందరు అక్రమంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని ఆ భూమి యజమాని శ్రవణ్ కుమార్ కోర్టులో కేసు వేశారని, ఆ కేసు వివరాలు పూర్తిగా పరిశీలించిన కోర్టు ఆ భూమి ప్రైవేటు వ్యక్తికి చెందినదని తీర్పించి మా భూమిలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న నివాసాలు తొలగించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. కోర్టు ఉత్తర్వుల మేరకు అక్రమ కట్టడాలను కూల్చి వేయడం జరిగిందని తెలిపారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇళ్ళు నిర్మించుకున్న బాధితులు మరో రెండు రోజులు గడువు అడిగితే ఇవ్వకుండా కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకుండా కూల్చివేస్తే బాధితులు ఎక్కడికి వెళ్లి ఉంటారని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారుల వైఖరి సరైంది కాదని, బాధితులకు అండగా నిలబడతామని తెలిపారు.





## విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే
# కఠిన చర్యలు

### కళాశాల ముఖం చూడని వైస్ ప్రిన్సిపాల్
### హాజరు పట్టికలో రెండు రోజులకు ముందే సంతకాలు చేసిన వైనం
### ప్రిన్సిపాల్ పై మండిపడ్డ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్




**తనకల్లు, మేజర్ న్యూస్ :** విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని మండలంలోని సీజీ ప్రాజెక్టు గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సుస్మిత జోష్ణ కు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హెచ్చరించారు. శనివారం మండలంలోని సీజే ప్రాజెక్ట్ వర్ధన్ అన్న గురుకుల గిరిజన బాలికల పాఠశాలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పాఠశాల వివరాలు అడుగుతున్న సమయంలో ప్రిన్సిపాల్ పొంతన లేని సమాధానాలు ఎమ్మెల్యే చెబుతుండడం పై తీవ్రంగా మందలించారు. కాగా ఎమ్మెల్యే ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించగా.. అందులో 15 16 17 వ తేదీలలో కూడా కొంతమంది ఉపాధ్యాయులు సంతకాలు చేయడంపై ప్రిన్సిపాల్ పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాకపోయినా రిజిస్టర్లో సంతకాలు మాత్రం ఉండడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్నాధికారులకు వెంటనే ఆయన పై చర్య చేపట్టాలని ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాఠశాల విద్యార్థినిలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. గతంలోనూ ఇలాంటి సంఘటన జరిగిన ఎవరూ పట్టించుకోక పోవడంతో విషయాన్ని తల్లిదండ్రులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తెలిసింది. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాల్సిందిగా అందుకు విరుద్ధంగా వంటలు చేయడంపై జరిగింది. మీలాంటి అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని.. కనీసం పిల్లలను పాఠశాలల్లో తల్లిదండ్రుల చేర్పించాలంటే భయపడే పరిస్థితి లో ఏర్పడుతోందని ఎమ్మెల్యే ప్రిన్సిపాల్ తీరు పట్ల తీవ్రంగా మండిపడ్డారు. ఇంటర్మీడియట్ కాలేజ్ ఉన్నప్పటికీ.. ఇక్కడ కళాశాల నిర్వహించకుండా కదిరి పట్టణంలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని, సిబ్బంది పర్యవేక్షణ లోపంతోని కళాశాల నిర్వహించడం ట్రైబల్ వెల్ఫేర్ కమిషన్కు ఫోన్ ద్వారా సమాచారం అందిం చారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వచ్చే విద్యా సంవత్సరంలో వారిని ట్రాన్స్ఫర్ చేయాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం తోడ్పడే ఉపాధ్యాయులను, అధ్యాపకులను విధులు నిర్వహించేలా చూడాలని ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఇంత తతంగం జరుగుతున్న ప్రిన్సిపాల్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అవినీతిని ప్రోత్సహించే విధంగా ఆమె తీరు ఉందని తల్లిదండ్రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రిన్సిపాల్ ప్రశ్నిస్తుంటే నీళ్లు నమ్మడం ఆమె వంతుగా మారింది. వెంటనే ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు,రాజారెడ్డి, ఆనంద్ రెడ్డి, కావడి ప్రవీణ్ కుమార్, మాజీ జడ్పీటీసీ రవీంద్రారెడ్డి, సోంపాలెం నాగభూషణ, చిన్నప్ప మల్లెపూల రవి, పీజీ మల్లికార్జున, నాగమల్లు నాయుడు నాయకులు పాల్గొన్నారు.

## పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని సుంకులమ్మ ఆలయం వద్ద గుప్త నిధులు ఉన్నాయని నవ్వుతున్న పలువురిని అరెస్టు చేసినట్లు సిఐ నరేందర్ రెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గోరంట్ల కు చెందిన మారుతి కుమార్, శ్రీరాములు, గంగయ్య, నరసింహులు, ఆరిఫ్ అలీ, అక్బర్ వలి, గోపి, తదితరులు సుంకులమ్మ ఆలయం వద్ద గుప్త నిధుల కోసం తవ్వుతున్నట్లు సమాచారం రావడంతో వారిని అరెస్టు చేయడం జరిగిందని, తవ్వకానికి ఉపయోగించిన వస్తువుల తో పాటు కారు, సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## బీటెక్ విద్యార్థి అదృశ్యం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని సుంకులమ్మ ఆలయం వద్ద గుప్త నిధులు ఉన్నాయని నవ్వుతున్న పలువురిని అరెస్టు చేసినట్లు సిఐ నరేందర్ రెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గోరంట్ల కు చెందిన మారుతి కుమార్, శ్రీరాములు, గంగయ్య, నరసింహులు, ఆరిఫ్ అలీ, అక్బర్ వలి, గోపి, తదితరులు సుంకులమ్మ ఆలయం వద్ద గుప్త నిధుల కోసం తవ్వుతున్నట్లు సమాచారం రావడంతో వారిని అరెస్టు చేయడం జరిగిందని, తవ్వకానికి ఉపయోగించిన వస్తువుల తో పాటు కారు, సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఎస్ఐ సుధాకర్ పైన ఆరోపణలు సరైనవి కావు
### ఏపీఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా రామగిరి మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సుధాకర్ యాదవ్ పైన మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన ఆరోపణలను ఆంధ్ర ప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్నామని జేఏసీ అధ్యక్షులు అమర్ యాదవ్ తెలిపారు.. జేఏసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రకాష్ రెడ్డికి అధికారం పోయిన తర్వాత మతిభ్రమించిందని, రాప్తాడు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి పదవి లేకపోవడం వలన ఆయన రాష్ట్ర నేతల కనుపంలో పడటానికి ఏది పడితే అది మాట్లాడుతూ ప్రభుత్వ బడుగు, బలహీన వర్గాల అధికారులను టార్గెట్ చేస్తూ వారి విధులకు ఆటం కలిగిస్తూ అధికారుల పైన అవినీతి ఆరోపణలు చేస్తున్నారని వాటిని మానుకోవా లాని ప్రకాశ్ రెడ్డికి సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల ఓట్లు కావాలి గాని ఆ వర్గాలకు చెందినటువంటి అధికారులు అంటే అంటరానితనంగా చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న రామగిరి మండలంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అలజడి సృష్టించి, ప్రజల మధ్య గొడవలు సృష్టించాలనే విధంగా మా వద్ద తుపాకులు ఉన్నాయి మీ వద్ద తుపాకులు లేవా చేసిన వాఖ్యలు దేనికి సాంకేతము చెప్పాలన్నారు.. భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి ప్రభుత్వ ఉద్యోగులపైన ఆరోపణ చేస్తే ప్రకాష్ రెడ్డి ఇంటి ముట్టడిస్తామని అమర్ యాదవ్ హెచ్చరించారు

## ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ పంచాయతీలోని చెరువాండ్లపల్లి కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం గ్రామస్తులు వేద పండితుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. గత కొన్ని రోజులుగా ఆంజనేయ స్వామి దేవాలయాన్ని కొంతమంది దాతలు ఆధ్వర్యంలో నిర్మాణ నిర్మాణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా టైల్స్ ఏర్పాటు అదే గ్రామానికి చెందిన చెరువు నరేందర్ రెడ్డి ఇతర నిర్మాణ కార్యక్రమాలను మాధవ రెడ్డి కుటుంబ సభ్యులతోపాటు నరసింహులు గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నో ఏళ్ల కల నేడు నెరవేరిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండా లి.. పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరిక ఆ భగవంతుడు నెరవేరుస్తా డని గ్రామస్తులు నమ్మకం. దీంతో రెండు గ్రామాల ప్రజలు ఆంజనేయ స్వామికి కాయ, కర్పూరం సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం... ప్లాస్టిక్ పై అవగాహన

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో శనివారం 12 వార్డ్ మోడల్ కాలనిలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ నిర్వహించారు. అదేవిధంగా ప్లాస్టిక్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సెక్రటరీలు, సర్దార్, జావేద్ అస్లాం, అతావుల్లా, బాబు, బీబీ జిన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై గోపి, సిబ్బందితో పూర్తి స్థాయిలో స్వచ్ఛాంధ్రను నిర్వహించారు. పోలీస్ స్టేషన్ కార్యాలయం పరిసరాల లో పిచ్చి మొక్కలను తొలగించి, పరిశుభ్రతను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటిస్తే పరిసరాల పరిశుభ్రత తో ఎంతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాగించవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సిద్ధాంతాన్ని పాటించాలని తమ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాగ సుబ్బయ్య, వెంకటేష్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

## చర్మవృత్తి కారులకి గొడుగులు పంపిణీ



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలో వివిధ కూడళ్లలో చర్మకార వృత్తి చేసుకుంటున్న పలువురికి శనివారం హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మూడే రవి నాయక్ పంపిణీ చేశారు. విద్యుత్ శాఖ డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ అమృత సహకారంతో వీటిని అందించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నవీన్, హరినాయక్ ,రవి నాయక్, చిన్న నారాయణ తది తరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర, స్వచ్ఛ కొడిగెనహళ్లి లక్ష్యంగా ముందుకు సాగుదాం

### -ఈ రాష్ట్రం పరిగి మండలం ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది- ఎంపీడీవో శ్రీధర్



**పరిగి మేజర్ న్యూస్:** పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించవచ్చు నని కొడిగెనహళ్లి పంచాయితీ కార్యదర్శి అరుణ తెలిపారు. ఈ సందర్భంగా కోడిగేనహళ్ళి పరిధిలో శనివారం ఉదయం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.కార్మికులు సిబ్బంది కలసి పరిసర ప్రాంతాలను శుభ్రపరచి ప్లాస్టిక్ సంచులను తొలగించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని నిర్ణయించారు.కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది వెలుగు సిబ్బంది ఉపాధ్యాయులు రామలింగప్ప లు పాల్గొన్నారు.



## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలోని పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపట్టారు. అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. మొక్కలను సంరక్షించి వాటి ఎదుగుదలను బాధ్యతగా తీసుకుంటామని చెప్పారు. వైద్యాధికారి సిబ్బంది చేత స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్ శేఖర్, స్టాఫ్ నర్సులు సునీత, జీనతున్నిసా, ఫార్మాసిస్టు మంగమ్మ, ఎల్ టి రాణి ఎస్తర్, గౌస్ పీరా, షమీం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు నిర్వహించిన వైద్యాధికారి కృష్ణ సౌమ్య రెడ్డి



**కూడేరు మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రజా వైద్యశాల యందు, ప్రతి నెల 3వ శనివారం రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈకార్యక్ర మాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకూడేరు డాక్టర్ పి.క్రిష్ణ సౌమ్యరెడ్డివైద్యధి కారిని సమక్షంలో వైద్యసిబ్బంది కలిసి, స్వచ్ఛా ఆంధ్రకార్యక్రంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పరిసరాల పరిశుభ్రము చేయడం జరిగినది, అదేవిదంగా పీహెచ్ సీలోని గదులు,వార్డ్స్, ఒపీ, అన్నీ విభాగలను శుభ్రం చేయడం జరిగినది. సిబ్బందికి హైజినిక్ హ్యాండ్వాష్, గురించి తెలియజేయడం జరిగినది,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఈబీ.దేవి పి హెచ్ సీకూడేరుని సందర్శించి స్వచ్ఛఆంధ్రఆరోగ్య ఆంధ్ర స్వర్ణ ఆంధ్రలో పాల్గొని పరిసరాలును శుభ్రం చేయడం జరిగినది.సిబ్బందికిబయాలజికల్ డీస్పోస్, హైజీనిక్ వార్డ్స్ క్లీనింగ్ ప్రతినిత్య చేయాలి అని వైద్య సిబ్బందికి తెలియజేడం జరిగినది. అదేవిదంగాపి హెచ్ సీచుట్టూచెట్లు పెంచి గ్రీనరీ పెంచాలి అని తెలియజేయడం జరిగినది. ఈకార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది హెల్త్, సూపర్వైజర్ ఏ రవీంద్ర, యశోద,మురళి,రమేష్, శివప్రసాద్ హెల్త్ అసిస్టెంట్స్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకుందాం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ లో భాగంగా ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి పోలీసుల ర్యాలీలు నిర్వహించారు. ముందుగా... జిల్లా వ్యాప్తం గా ఉన్న పోలీసు స్టేషన్లు, పోలీసు కార్యాలయాల పరిసరాలను ఆయా పోలీసులు పరిశుభ్రం చేశారు. అనంతరం.. మున్సిపల్, ఎంపీడిఓ, సచివాలయాలు, తదితర ప్రభుత్వ విభాగాలు మరియు ఎన్ సి సి కేడెట్లతో కలిసి ఆయా పట్టణాలు, మండల కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించారు. పర్యావరణంతో పాటు జీవరాసులకు హాని కల్గించే ప్లాస్టిక్ వస్తువులు మరియు చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పారేయకుండా డస్ట్ బిన్లలో వేసేలా అలవాటు చేసుకోవాలని ఆయా పోలీసులు ప్రజలకు సూచించారు

## సీఎం చంద్రబాబు రికార్డులకే బాప్

### ఆంధ్రప్రదేశ్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కు ఎప్పటికీ ఉంటుంది

### రాజకీయాల్లో ఆయనకు ఎవరు సరిలేరు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

### 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో రాష్ట్రానికి ఎంతో చేశారు

### అభివృద్ధిలో ఆయనకున్న ముందుచూపు దేశంలో ఎవరికీ లేదు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** భారతదేశ చరిత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న రికార్డ్.. మరెవరికి లేదని, ఉండబోదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభలో తొలి ప్రమాణస్వీకారానికి 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తన అభిప్రాయాల్ని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. రాష్ట్ర చరిత్రలో 41 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న నాయకుడు మరెవరూ లేరన్నారు. భవిష్యత్తులో కూడా ఎవరు ఉండరున్నారు. ఎక్కడో ఒక మారుమూల ఉన్న నారావారిపల్లె నుంచి వచ్చి ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు దిక్సూచిగా మారారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన చేసింది ఒక ఎత్తైతే...రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి ఆయన అందించిన సేవలు అనిర్వచనీయమన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ఆయన ఆయుధాలుగా మలుచుకుని ముందుకు సాగారన్నారు. ఒకప్పుడు విజన్ 2020 అంటే కొందరు ఎగతాళి చేశారని.. కానీ అది సక్సెస్ అయ్యి లక్షలాది ఉద్యోగాల్ని తెచ్చిపెట్టిందన్నారు. నేడు స్వర్ణాంధ్ర విజన్ 2047తో పౌరుల



తలసరి ఆదాయం 35 లక్షలకు పెంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు అంటేనే ఒక బ్రాండ్ గా మారిపోయిందన్నారు. దేశంలో ప్రధాన మంత్రుల కంటే ఎక్కువ ప్రాధాన్యత ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమాలకు ఆయన బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారన్నారు. ఎన్నోసార్లు దేశంలోని పలు రాష్ట్రాలు చంద్రబాబుని అనుసరిస్తూ పాలన సాగించిన విషయాన్ని గుర్తు చేశారు. ఓవైపు టెక్నాలజీ.. మరోవైపు వ్యవసాయానికి ప్రాధాన్యమిస్తూ నదులు సంధానం చేస్తూ ఆయన పాలనలో తనకి ఎవరూ సాటిలేరని నిరూపించుకున్నారన్నారు. వైయస్ జగన్ రెడ్డి లాంటి దుష్టశక్తులు ఆయన్ని దెబ్బతీయాలని చూసినా... చివరకు జైలు పాలు చేసిన ఆయనకు వెనక్కు తగ్గలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టమని, ఎప్పటికీ ఆయన మాకు స్ఫూర్తిగా ఉంటారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

## బహుజనుల బ్రతుకులు మారాలంటే రాజ్యాధికారం పొందాలి

### - బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణం ఆబాద్ పేటలోబీఎస్పీ కార్యాలయం బిఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్సిరాం 91వ జయంతిని ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా నిలబడి కులం వున్నంత వరకు కులంతోనే బహుజనులను సమీకరించి అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారం ఒకటే మార్గం అని భావించి 1984వ సంవత్సరం లో బిఎస్పీ పార్టీ స్థాపించి బెహన్ కుమారి మాయావతిని ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగుసార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షీరాందే అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం రుచి చూపించిన మాన్యులు కాన్షీరామ్ రాజ్యాధికారం పోరాటం నేటి సమాజానికి ఆదర్శంగా తీసుకుని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు రాజ్యాధికారం కోసం బిఎస్పీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జయంతిని ఘనంగా నిర్వహించి నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కోశాధికారి హరికుమార్, సీనియర్ నాయకులు పెన్నయ్య, టైలర్ శ్రీనివాసులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుబ్బరాయప్ప, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు మౌలాలి, నాయకులు సడ్లపల్లి నారాయణప్ప, గంగాధరప్ప, బాబు, ఖలందర్, చాంద్ బాషా, హుస్సేన్, ఈశ్వర్ , అంజన్నప్ప, రవికుమార్, నరసింహప్ప, ఆది,గంగాధర్, నారాయణ, హనుమంతరాయప్ప, కిరణ్, కొండప్ప, నరసింహులు, బండారు లక్ష్మీనారాయణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములపై కన్నేసిన భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్న తహసిల్దార్ ముని వేలు

### కాదలూరు పంచాయతీలో ఓ వ్యక్తి హాగారి పోరంపోగు భూమిని దౌర్జన్యంగా సాగు చేస్తుండగా తాసిల్దార్ ముని వేలు కబ్జాదారుడుపై ఆగ్రహం.



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని కాదలూరు పంచాయతీలో బళ్లారికి చెందిన బసవ రాజు అనే వ్యక్తి గత కొన్ని నెలలు గా ఫోరమ్ పోగు భూమిని సాగు చేస్తుండగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తించిన తాసిల్దార్ ముని వేలు ఘటన స్థలాన్ని పరిశీలించి ఆ వ్యక్తికి అవగాహన కల్పించారు. ఇలా ప్రభుత్వ భూమిని సాగు చేసుకోవడంపై తాసిల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇటువంటి పనులు ఎవరు జరిగినా మండలంలో ప్రభుత్వ భూములను ఎవరు అన్యాక్రాంతాలు చేసుకున్న, కబ్జాలకు పాల్పడిన అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తాసిల్దారు హెచ్చరించారు. ఆయన వెంట వీఆర్వో రఘు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, సామూహిక సీమంతాలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని గూండల తాండలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రాసన మరియు సామూహిక సీమంతాలను తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణస్వామి, ఎంపీపీ మాధవి, సర్పంచ్ లక్ష్మీదేవి, సీమంతలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, ఆయా పిల్లల తల్లులు హాజరైయ్యారు. స్వచ్ఛత సేవ భాగంగా పరిసరాలు పరిశుభ్రత గురించి తెలిపి, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ పై ప్రతిజ్ఞ చేశారు.

## అప్కాస్ ను యధావిధిగా కొనసాగించాలి..సిఐటియు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను ఆఫ్కాస్ వ్యవస్థలోనే కొనసాగించి, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 62 సంవత్సరాలకు వయోపరిమితి పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యుటీ అమలు చేయాలని కోరుతూ ఈనెల 19వ తేదీన విజయవాడలో ఆఫ్కాస్ ఔట్ సోర్సింగ్ ఫెడరేషన్ ,జేఏసీ ఆధ్వర్యంలో జరుగు రాష్ట్ర ధర్నాలో బిసి వెల్ఫేర్ హాస్టల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులందరూ పాల్గొనాలని కోరుతూ కదిరి డివిజన్ అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారికి బాలాజీ కి సిఐటియు నాయకులు, కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్ . నరసింహులు,సిఐటియు జిల్లా కోశాధికారి,సాంబశివ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇటీవల జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఆఫ్కాస్ వ్యవస్థను రద్దు చేసి ఏజెన్సీ, వ్యవస్థను తీసుకొచ్చి అవుట్సోర్సింగ్ కార్మికులను వారికి అప్పజెప్పుతామని నిర్ణయం చేసినట్టు మీడియాలో కథనాలు రావడం జరిగిందన్నారు. గతంలో ఏజెన్సీ లో ఉండడం వల్ల కార్మికులకు నెలనెలా జీతాలు అందక పిఎఫ్ఐ, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించకుండా కార్మికులు ఇబ్బందులు పెట్టిన అనేక అనుభవాలు ఉన్నాయన్నారు. భారత సుప్రీంకోర్టు అనేక సందర్భాలలో ప్రభుత్వ పథకాల్లో, సంస్థల్లో పనిచేసే కార్మికులకు మినిమం టైం స్కేల్ అమలు చేసి, సమాన పనికి సమాన వేతనం, ఇవ్వాలని చెప్పినా కూడా ప్రభుత్వం కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నా యన్నారు.కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 19వ తేదీన విజయవాడలో జరుగుతున్న రాష్ట్ర ధర్నాలో డివిజన్లోని ఔట్ సోర్సింగ్ కార్మికు లందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముస్తక్, కార్మికులు నిర్మల, మమత, సోము, రఘు తదితరులు పాల్గొన్నారు.





## మార్కెట్ యార్డ్ లో భారీ అగ్ని ప్రమాదం

**- కాలిపోయిన వందలాది ప్లాస్టిక్ పైపులు.. - లక్షల్లో నష్టం**

**మడకశిర మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని మార్కెట్ యార్డ్ వద్ద ఏపీయూడబ్ల్యూఎంఐపి అర్బన్ మేనేజ్మెంట్ ఇంప్రూమెంట్ ప్రాజెక్ట్ కు సంబంధించిన ప్లాస్టిక్ పైపులకు గుర్తుతెలియని వ్యక్తులు శనివారం అగ్గిరాజేయడంతో వందలాది పైపులు కాలిపోయి బూడిద అయ్యాయని స్థానిక ప్రజలు తెలిపారు.. పట్టణ ప్రజల తాగునీటి అవసరాలపై పైపులను మార్కెట్ యార్డులో గతం లో నిల్వ ఉంచారని స్థానిక ప్రజలు తెలిపారు. కాలిపోయిన పైపుల విలువ లక్షల్లో ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అనంతరం ఈ విషయం తెలుసుకున్న ట్రైని డీఎస్పీ ఉదయపావని,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు వెంటనే అధికారులను చరవాణి ద్వారా మాట్లాడి, ప్రమాద స్థా యిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హిందూపురం, పావగడ నుండి ఫైర్ సర్వీస్ వాహనాల తరలించి మంటలను అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పారు.

## మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పై కేసు నమోదు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని అమృతవల్లి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటపతి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన విషయం లో వాట్సాప్ లలో వైరల్ కావడంతో జరిగిన సంఘటన విచారించి మహిళా కానిస్టేబుల్ కోసియా ఫిర్యాదు మేరకు సెక్షన్ 75 బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం హెూలీ పండుగ ను అడ్డుపెట్టుకొని కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థినులను భౌతికంగా వారి ని తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించినట్లు జరిగిందని దీనితో కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## అమృతవల్లి కళాశాల ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని అమృతవల్లి మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటపతి హెూలీ పండుగ పేరుతో విద్యార్థినులను భౌతికంగా తాకడంపై సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ ప్రిన్సిపాల్ పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. కనీసం విజ్ఞత లేకుండా విద్యార్థులను ఎక్కడపడితే అక్కడ భౌతికంగా తాకడం పై ఆయన మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కఠినమైన చర్యలు చేపట్టాలన్నారు.



## అరవకూరులో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్, కార్యక్రమం

**ఇరిగేషన్ డి ఈ, రాజకుమార్, తెదేపా రైతు విభాగంగ్రామ కమిటీ....**

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామపంచాయతీ గ్రామం నందు శనివారం స్వచ్ఛ ఆంధ్ర. స్వేచ్ఛ డివాస్, కార్యక్రమంలో బాగంగా ఇరిగేషన్ డి ఈ,రాజకుమర్ ఇరిగేషన్ ఏఈ సుధాకర్ లు పాల్గొని అరవకూరు గ్రామ చెరువు లో తూము పనులు. కంప్పచెట్లు తొలగించి, పిల్ల కాలువలుపూడికతీయటం.మరువ వంక కంప చెట్లు పిచ్చి మొక్కలు తొలగించడం జరిగినది, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వివేక్ రెడ్డి,టీడీపీ మండల నాయకులు పుట్టానరేష్,ఆయకట్టు సంఘం అధ్యక్షుడు ఎం ఈశ్వరయ్య, అరవకూరు గ్రామ టీడీపి నాయకులు కవులు నారాయణ,బంది సంగప్ప, పెద్ద ఆకులన్న, పిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఆయకట్టు సంఘం సభ్యులు శేఖర్, పూజారి సుబ్బారాయుడు, బట్టిసంగప్ప. కురుబఎర్రెప్ప, సూరి, బాషా, చంట్టి, వేణు, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు..



## పులమతి పంచాయతీ స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్

**లేపాక్షి,మేజర్ న్యూస్ :** లేపాక్షి మండలంలోని పులమతి గ్రామ పంచాయతీ యందు శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ నందు గ్రామ సభ ఏర్పాటు చేసి పంచాయతీ యందు ప్రతి గ్రామం లో ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు మొదలు ప్లాస్టిక్ వస్తువులతో గ్రామ ప్రజలు ఉపయోగించడం నిషేధించాలన్నారు. ప్లాస్టిక్ వలన పర్యావరణ హాని కలగడం ప్రజలకు ఆరోగ్య సమస్యలు భయంకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, అందుకే ప్లాస్టిక్ నిర్మూలన చేసే విధంగా గ్రామ ప్రజల కు తెలుసుకొని ప్లాస్టిక్ ఉపయోగించకూడదని సర్పంచ్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ అవగాహన చేయడం జరిగింది . అదేవిధంగా స్వచ్ఛా ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ కూడా పంచాయతీ కార్యాలయం నందు ప్రజల ద్వారా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్వర్థ నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈఎంఆర్ సి సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బహుజనుల ఆశాజ్యోతి కాన్సీరామ్..

### ఆర్ఇఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలో కాన్సీ రామ్ జయంతిని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్. నారాయణ నాయక్ మాట్లాడుతూ... కాన్సిరాం 1934 మార్చి 15న పంజాబ్ రాష్ట్రంలో జన్మించారు. మహానుభావులు బహుజనుల కోసం పాటుపడ్డ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలని కొనసాగించాలని, బహుజనులలో అందరూ ఐక్యమత్యం తో రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడాలని సూచించారని ఆయన అన్నారు. 1984 ఏప్రిల్ 14న బహుజన్ సమాజ్ పార్టీ ని స్థాపించారు. బహుజనులను చైతన్యపరిచిన బుద్ధుడు, మహాత్మ జ్యోతిరావు పూలే, నారాయణ గురు, పెరియర్ రామస్వామి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి సామాజిక విప్లవకారుల ఆశయ సాధనకు, సామాజిక మార్పు కోసం నిరంతరం శ్రమించిన మహెూన్నత వ్యక్తి కాన్షిరాం అన్నారు. వారి ఆశయాలను, ఆలోచనా విధానాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్లు ఎం ఓబులేసు బి నారాయణప్ప ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు వై ఆర్ బాలరాజు బీసీ టీచర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరప్ప ఎస్సీ ఎస్టీ ఈడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు కటిక జయరాం బిసి సంక్షేమ సంఘం తలారి విష్ణు రాయలసీమ కో కన్వీనర్ ఏ నాగభూషణం ఆర్ఇఎఫ్ జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్ లాయర్ హరిప్రసాద్ జిల్లా కన్వీనర్ ఆర్ మహేష్ నాయక్ భార్గవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లపై పని భారం తగ్గించాలి



**ఏఎన్ఎం ల విధులను ఆశ వర్కర్లతో చేయించడం దారుణం**

**ప్రమాదానికి గురైన ఆశా వర్కర్ ను అన్ని విధాలుగా ఆదుకోవాలి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, :** తరిమెల పి హెచ్ సి సింగనమల మండల కేంద్రంలో ఆశ వర్కర్ గా పని చేస్తున్న పద్మావతి విధి నిర్వహణలో ఉండగా అక్కడి హెల్త్ అధికారులు వ్యాక్సిన్ క్యారెర్ సలకం చెరువు గ్రామానికి వెళ్లి తీసుకొని రావాలని పంపించారు. ఈ పని ఆశ వర్కర్ కు సంబంధం లేదు. అధికారులు వేధింపులు భరించలేక తన కొడుకుని తీసుకొని బండిమీద వ్యాక్సిన్ క్యారెర్ తీసుకుని వస్తుండగా ప్రమాదానికి గురైంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి చాలా సీరియస్ గా ఉంది తలలో రక్తం గడ్డ కట్టడం వలన మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు పంపించారు. మధ్యాహ్నాం ఒంటిగంటకు ప్రమాదం జరిగితే 6 గంటలైనా మెరుగైన వైద్యం అందించడం లేదు. ఆశాల కార్యకర్తల పట్ల ఈ సంఘటన బట్టి చూస్తే అధికారులు నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. తమకు సంబంధం లేని పనులన్నీ ఆశాలతో చేస్తున్నారు ఏ ఎన్ ఎం లు చేయాల్సిన సర్వే లు , ఆశా లతో చేయిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆశా కార్యకర్తలు డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ వద్ద ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి. దేవి మాట్లాడుతూ ఆశ వర్కర్ పద్మావతికి మెరుగైన వైద్యం అందిస్తామని ఆమెకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూసుకునే బాధ్యత మాది ఆమె కోలుకునేంతవరకు ముగ్గురు చొప్పున డాక్టర్లు, ఏఎన్ఎం లను నియమించామని ఆమె తెలియజేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని ఆశలకు సంబంధంలేని పనులు చేయించకుండా మెడికల్ ఆఫీసర్లకు ఆర్డర్లు ఇస్తామని త్వరలోనే జాయింట్ సమావేశం నిర్వహించి నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం నాగమణి, ఎస్ నాగేంద్ర కుమార్ కోశాధికారి గోపాల్ ఉపాధ్యక్షులు రామాంజనేయులు, నాగభూషణం ఏటీఎం నాగరాజు, నగర నాయకులు ఆజం భాష, ఎర్రి స్వామి, తిరుమలేశు,, ఆశ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సౌజన్య వరలక్ష్మి ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిషేధించండి పర్యావరణాన్ని కాపాడండి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ నిషేధించండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ తాడిపత్రి పట్టణంలో కొత్త కూరగాయల మార్కెట్ నందు ర్యాలీతో శనివారం అవగాహన కల్పించారు. పర్యావరణ అనుకూలమైన క్యారీ బ్యాగులను ఉపయోగించమని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం వైయస్సార్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.